17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
బుధవారం | 24 జనవరి 2024 | పేజీలు 14

త్వరలో ఎన్నికల కురుక్షేత్ర సంగ్రామం రాబోతుందని అబద్ధపు హామీలు ఇచ్చి మోసగించేందుకు ప్రతిపక్ష నేత చంద్రబాబు మరి కొందరితో కలిసి ప్రజల్లోకి వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి పేదవాడు పేదరికం నుంచి బయటపడాలంటే ప్రతి ఒక్కరు మీ బిడ్డ వైయస్ జగన్ కు అండగా నిలిచి ఎన్నికల్లో సైనికుల్లా నిలబడాలని, జగన్ మరోసారి ముఖ్యమంత్రి కాగలిగితేనే మనందరి కలలు సాకారం అవుతాయని ముఖ్యమంత్రి వైయస్ జగన్ తెలిపారు.

## రానున్న ఎన్నికల్లో మీ బిడ్డ జగన్‌కు

# అండగా నిలవాలి




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :**

అక్క చెల్లెమ్మలకు నాలుగో విడత వైయస్సార్ ఆసరా నిధులను విడుదల చేసేందుకు ఉరవకొండ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం జగన్ మంగళవారం రూ 6,394.83 కోట్లు వారి ఖాతాలకు బట్టన్ నొక్కి జమ చేశారు. అనంతరం భారీగా తరలివచ్చిన అశేష జనవాహిని ని ఉద్దేశించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రసంగించారు. మహిళా సాధికారతే లక్ష్యంగా పాలన సాగిస్తూ అన్ని రంగాల్లో వారిని ఆర్థిక పురోభివృద్ధి వైపు నడిపిస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి 56 నెలల పాలనలో 97 లక్షల మంది స్వయం సహాయక సంఘాల అక్క చెల్లెమ్మలకు రూ.25.571 కోట్ల అప్పు తిరిగి

మిగతా 4లో

28,127 సంఘాలలోని సభ్యులకు

## రూ.215.63 కోట్ల లబ్ధి

మిగతా 05

పరిటాల రవీంద్ర వర్ధంతిని

## జయప్రదం చేయండి

మిగతా 08






పరిటాల రవి 19వ వర్ధంతికి

## భారీగా ఏర్పాట్లు

- స్వయంగా పర్యవేక్షించిన మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
- వెంకటాపురంలో పెద్ద ఎత్తున వర్ధంతి కార్యక్రమం
- భారీగా అన్నదానానికి శ్రీకారం చుట్టిన పరిటాల కుటుంబం

**రామగిరి మేజర్ న్యూస్ :**

పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న దివంగత నేత, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 19వ వర్ధంతికి రామగిరి మండలం వెంకటాపురంలో భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. ప్రతి ఏటా వర్ధంతి సందర్భంగా వివిధ కార్యక్రమాలను

మిగతా 04

## 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ



డి. హీరేహాల్, మేజర్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గం ఇన్‌చార్జ్ సమన్వయకర్త మరియు ఏపీఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి ఆదేశాలు మేరకు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా 8వ తరగతి నుండి నాణ్యమైన చదువుతో పాటు కంప్యూటర్ నాలెడ్జి కూడా పెరగాలన్న ఉద్దేశంలో భాగంగా పులకుర్తి గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బీసీ సెల్ అధ్యక్షులు చంద్ర ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య ఉపాధ్యాయులు మరియమ్మ, చైర్మన్ రంగారెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మణ్, కాలువ తిమ్మారెడ్డి, వైస్ చైర్మన్ శెకన్న, ఎస్సీ పరిమేష్. ఎస్ జాంబన్న, వీరేష్, మరియు ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం రథసారథి నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్ జితేంద్ర గౌడ్ తన క్యాంపు కార్యాలయం నందు టిడిపి శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఆర్ పవన్ కుమార్ గౌడ్, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బివిఎస్ కృష్ణారెడ్డి, యువ నాయకులు అనిల్ గౌడ్, ధర్మ తేజ్ గౌడ్, రామ్ తేజ్ గౌడ్, టీడీపీ నాయకులు కేశప్ప, తలారి మస్తానప్ప, శివన్న, గుడ్ ఫిట్టింగ్ ఆంజనేయులు, హనుమంతు, ఫజులు, రామన్న చౌదరి, ముక్కన్న గారి రామాంజినేయులు, గిడ్డయ్య, భూసి, నందిశ్వర్, బండి లక్ష్మి దేవి, అంజలి దేవి, సిమెంట్ నారాయణ, సురేష్ కురుబ, ఆటో ఖాజా, కేసీ రామాంజనేయులు, ఫ్రూట్ మస్తాన్, బంధ నవాజ్, వాల్మీకి రాముడు, రవి, అశోక్, రఫీ, షమీర్, అంజలి, నాగేష్, చందయ్య, మల్లేష్, శ్రీనివాసులు, మల్లికార్జున, హుస్సేన్, మధు, వసంత కుమార్, శేఖర్, బొట్టు కుళ్లాయప్ప, వీరాంజనేయులు, సాదిక్ వలి, ఇస్మైల్ తదితరులు పాల్గొన్నారు.

## యువచైతన్య యాత్ర లో నారాలోకేష్ పుట్టినరోజు వేడుకలు



**తాడిపత్రి మేయర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు జెసి ప్రభాకర్ రెడ్డి యువచైతన్య యాత్ర క్యాంప్ నందు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ జరిపి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ ను ఆయు ఆరోగ్యాలతో ఆ భగవంతుడు ఎల్లవేళలా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోస్టర్లు విడుదల



**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంత పురం జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి బడుగు బలహీన మాదిగల మహా సమ్మేళనం పోస్టర్లను గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణానికి చెందిన ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబ్లేస్ చేతులమీదుగా మంగళవారం విడుదల చేశారు. రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో మాదిగలను చాలామంది చిన్నచూపు చూస్తున్నారు మనమందరం కలిసికట్టుగా ఉండాలని ఉద్దేశంతోనే ఉద్దేశంతోనే మన హక్కులను సాధనకు మాదిగల ఉన్న శక్తిని చాటడానికి మనమందరం ఏకం కావాలని ఉద్దేశంతోనే 30వ తారీకు సభకు మాదిగలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ సోదరి, సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### జనసేన నాయకులు వాల్మీకి బిఆర్ నాయుడును కలిసిన జనసేన సైనికులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలంలోని పలు వార్డులకు చెందిన జనసేన సైనికులు మంగళవారం గుంతకల్లు జనసేన నాయకులు వాల్మీకి బిఆర్ నాయుడును కలుసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో జనసేన సైనికులు గణేష్, సంతోష్, రవితేజ, మహేంద్ర, రాము, ఖలీల్ భాషా ఎస్ కాజా, ఇస్మాయిల్, షేక్షావలి, షబ్బీర్, చాంద్ షేక్, అరీఫ్, నూర్ మాట్లాడుతూ తమ వార్డుల్లోని పలు సమస్యల గురించి బిఆర్ నాయుడుకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ నాయుడు మాట్లాడుతూ ఈసారి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన టిడిపి కూటమి కచ్చితంగా విజయం సాధిస్తుందని, గుంతకల్లు నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలు సమూలంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని, ప్రతి ఒక్కరు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు తమ వంతు కృషి చేయాలని అలాగే జనసేన టిడిపి కూటమితో ఒక కొత్త రాజకీయ వ్యవస్థ అమలులోకి వస్తుందని తెలిపారు. గుంతకల్లు నియోజకవర్గ జనసైనికులు నడుం బిగించి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక

## జాతీయ గీతాలాపన ప్రారంభోత్సవం

### -ముఖ్యఅతిథిగా హాజరైన జూనియర్ సివిల్ జడ్జి ఎం చంద్రశేఖర్ రెడ్డి

### -మండల అధికారి నాగరాజు హాజరు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గాంధీ సర్కిల్లో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం యొక్క ప్రారంభోత్సవ వేడుక ఘనంగా జరిగింది. తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీ ఎం చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మైక్ స్విచ్ ఆన్ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తాడిపత్రి రోటరీ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఒక పట్టణంలో ఈ సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ప్రతిరోజు పట్టణంలోని నాలుగు ప్రధాన కూడళ్ళు అయిన బస్టాండ్ సర్కిల్, ఎల్లనూరు రోడ్డు సర్కిల్, గాంధీ సర్కిల్ మరియు అశోక్ పిల్లర్ సర్కిల్ లలో ఉదయం కచ్చితంగా 8:30 గంటలకు జాతీయ గీతం మైకుల ద్వారా వినిపించబడుతుంది.అని ఆ సమయంలో ప్రజలందరూ నిలబడి జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించాలి అన్నారు. అలా చేయడం ద్వారా ప్రజలలో సమైక్యత, సద్భావన, దేశభక్తి జాతీయత భావం పెంపొందించుతాయని చెప్పారు. ముఖ్యఅతిథి జూనియర్ సివిల్ జడ్జి ఎం చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు ఆయనను స్మరించుకుంటూ ఇటువంటి జాతీయతా భావాన్ని పెంపొందించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించడం తనకు చాలా ఆనందం కలిగిస్తుందని చెప్పారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో క్రమం తప్పకుండా పాల్గొని దీనిని విజయవంతం చేయాలని కోరారు. తాడిపత్రి మండల విద్యాధికారి నాగరాజు మాట్లాడుతూ ఇటువంటి సామూహిక కార్యక్రమాల ద్వారా ప్రజలలో చైతన్యం కలిగి వారిలో దేశభక్తిని పెంపొందించడానికి వీలు కలుగుతుంది అని చెప్పారు. ఇంకా ఇతర పట్టణాల్లో కూడా ఈ కార్యక్రమం ప్రారంభించేలాగా తాడిపత్రి పట్టణం వారికి ప్రేరణ కలిగిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమా%శీ% లో రోటరీ క్లబ్ కార్యదర్శి పివి సుబ్రహ్మణ్యం, జాతీయ గీతాలాపన కమిటీ చైర్మన్ కిషోర్ కుమార్, రోటరీ సభ్యులు కుళ్ళాయి స్వామి, మద్దులేటి, బాలసుబ్రమణ్యం తదితరులు హాజరయ్యారు. ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు, పట్టణంలోని ఇతర సేవా సంస్థల అధ్యక్షులు మరియు సభ్యులు ఇందులో పాల్గొన్నారు. ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలని అందరూ తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

### గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్‌గా

## నలుగురికి పదోన్నతి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో హెడ్ నర్సులుగా విధులు నిర్వహిస్తున్న నలుగురికి గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ లుగా పదోన్నతులు పొందడం జరిగిందని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ మంజు తెలిపారు. రాయలసీమ రీజినల్ కడపలో మంగళవారం జరిగిన పదోన్నతుల కౌన్సిలింగ్లో వారికి పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు అందించారని ఆమె తెలియజేశారు. వారిలో ఏ పద్మావతి, బి పద్మావతి లను ఆదోని మెడికల్ కళాశాల గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ లుగా, ఎం భూదేవిని కడప సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి, జి పార్వతిని పులివెందల మెడికల్ కళాశాలకు గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ లుగా పదోన్నతులు పొందడం జరిగిందని ఆమె తెలిపారు.

### ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లకు

## దరఖాస్తు చేసుకోండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఓపెన్ స్కూల్ ద్వారా 2023-24 టెన్త్ ,ఇంటర్మీడియట్ విద్యా సంవత్సరానికి స్పెల్‌బి1 లో అడ్మిషన్ పొందడానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి వి నాగరాజు, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గోవింద్ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్ లో అడ్మిషన్ పొందడానికి 14 సంవత్సరాలు వయసు నిండి ఉండాలని, ఇంటర్మీడియట్ లో ప్రవేశాలకు పదవ తరగతి పాసై 15 సంవత్సరాలు వయసు నిండి ఉండాలని తెలిపారు. అడ్మిషన్లు రిజిస్ట్రేషన్ ఈనెల 22 నుండి ప్రారంభమవుతాయని, అప్లికేషన్లు ఆన్లైన్లో సబ్మిట్ చేయడానికి ఈనెల 30 చివరి తేదీ అని, అడ్మిషన్ ఫీజు తో పాటు అడిషనల్ ఫీజు రూ.1000 చెల్లించుటకు ఈనెల 31 చివరి తేదీ అని తెలిపారు. స్పెల్ వన్ అడ్మిషన్లు పొందిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ అభ్యాసకులకు జూన్, జూలై 2024 లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ ,మే, జూన్ నెలలో పిసిపి క్లాసెస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సమాచారం కోసం డబ్ల్యూ. డబ్ల్యూ. డబ్ల్యూ. ఏపీ ఓపెన్ స్కూల్. ఏపీ,జి ఓవి. ఇన్ లో, లేదా జిల్లా విద్యాశాఖ ఓపెన్ స్కూల్ కార్యాలయంలో, లేదా ఏఐ సెంటర్లో సంప్రదించి పూర్తి వివరాలు పొందాలని వారు తెలిపారు.

### భూపేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్స్



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రికి వచ్చిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దేవగుడి భూపేష్ రెడ్డిని తెలుగు దేశం పార్టీ కౌన్సిలర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్లు విజయ్ కుమార్ ,మల్లికార్జున, షేక్షావలి పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆసరా పేరుతో మరోసారి టోకరా

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** వైయస్సార్ ఆసరా పేరుతో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు మరోసారి టోకరా పెట్టారని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ఉరవకొండ నియోజకవర్గంలో ఇస్తున్న పథకాలకే ప్రతి సంవత్సరం ఏదో కొత్త పథకాలు ప్రారంభించి ఇస్తున్నట్లు బిల్డప్ ఇస్తూ? వేదిక పైన పచ్చి అబద్ధాలు? అంకెల గారడి? చేస్తూ అనంతపురం జిల్లా ప్రజలని,రాష్ట్ర ప్రజలని నమ్మించాలని దురుద్దేశంతో జగన్మోహన్ రెడ్డి చొప్పే మాయ మాటలు అంకెల గారడీని రాష్ట్ర ప్రజలు ఇక నమ్మరు? బాయ్ బాయ్ జగన్ అంటున్నారని తెలిపారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి గతంలో మీ పాదయాత్రలో అనంతపురం జిల్లాకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్తించారా? 10 15 రోజుల్లో మీ పాలన ముగుస్తా ఉందని, సాగునీరు,తాగునీటి ప్రాజెక్టుల ఇంకెప్పుడు పూర్తి చేస్తారు? అనంతపురం జిల్లాకు ఎన్ని పరిశ్రమలు తెచ్చారు? ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు? మీ పాలనలో రైతులుకి ఏమన్నా మంచి జరిగిందా? డ్రిప్ ఇరిగేషన్ ఇంకెప్పుడు రైతులకు అందిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలకు 30 లక్షల గృహాలు ఇచ్చాం ఉరవకొండ నియోజకవర్గంలో 8 వేల గృహాలు ఇచ్చామంటున్నారు? ఇంకెన్ని రోజులు ఈ కథలు చెపుతారు, లబ్ధిదారులకు ఇంకెప్పుడు నిర్మించి ఇస్తారో చెప్పగలరా? రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా విస్మరించి, సంక్షేమ పథకాల రూపంలో 2లక్షల 53 వేల కోట్లు ప్రజలకు ఇచ్చామంటున్నారు, మీరు అధికారంలోకి వచ్చాక దాదాపు పది లక్షల కోట్లు అప్పులు చేశారని, ఎక్కడ ఖర్చు పెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



## సీఎం జగన్ ను కలిసిన ఎన్ఆర్ఐ విద్యాసంస్థల అధినేత వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**



అనంతపురం జిల్లాలోని ఉరవకొండ పట్టణానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎన్నారై విద్యాసంస్థల అధినేత వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా విశ్వనాథ్ రెడ్డి ని జగన్మోహన్ రెడ్డి షేక్ హ్యాండ్ ఇచ్చి భుజం తడుతూ,రాబోవు ఎన్నికల సమయంలో పార్టీ గెలుపుకు దోహదపడే విధంగా పని చేయాలని సూచించారు.

## సూర్య కథనానికి స్పందన

# శ్రీవాణి స్కూల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించిన యాజమాన్యం

### 9,10 తరగతుల విద్యార్థులకు మరో స్కూల్లో అడ్మిషన్లు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** గత నెలలో నేటిదినపత్రిక సూర్యదిన పత్రికలో కూడేరు మండలంలో నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై కథనం ప్రచూరితమైంది. ఈ కథనంపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని డిఈవో వి.నాగరాజును ఆదేశించారు. డిఈవో వెంటనే డిప్యూటి డిఈవో శ్రీనివాసులను వెంటనే కూడేరుకు పంపించి విచారణ చేయించారు. విచారణలో భాగంగా కూడేరు మండల కేంద్రంలోని శ్రీవాణి స్కూల్‌కు వెళ్లిన డిప్యూటి డిఈవో శ్రీనివాసులు పలు లోపాలను గుర్తించి యాజమన్యంకు నోటిసులు అందచేశారు. స్కూల్లో 9,10 తరగతులు నిర్వహించడానికి అనుమతులు లేకున్నా ఎలా అడ్మిషన్లు చేర్చుకుంటారని యాజమన్యంను ప్రశ్నించారు. దీంతో పాటు పాఠశాలలో విద్యార్థులకు సంఖ్యకు మరుగుదొడ్లు లాంటి కనీస మౌళిక సదుపాయాలు కల్పించలేదని పాఠశాల యాజమన్యంపై డిప్యూడి డిఈవో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే శ్రీవాణి స్కూల్ యాజమన్యం కూడా తమ పాఠశాలలో లోపాలను సరిద్దుకునేలా చర్యలు చేపట్టింది. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలోని 9,10 తరగతుల విద్యార్థులను మరో స్కూల్లో అడ్మిషన్లు ఇప్పించి చేర్పించారు. స్కూల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లను కూడా ఏర్పాటు చేయించారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా కనీస మౌళిక సదుపాయాలను పాఠశాల యాజమాన్యం కల్పించింది.

## ఎలుగుబంటి సంచారంపై మున్సిపల్ ఛైర్ పర్సన్ ఆరా



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** రాయదుర్గం పట్టణంలో ఎలుగుబంటి సంచారం తో ప్రజల భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతున్న విషయం తెలుసుకున్న మునిసిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళు శిల్ప మంగళవారం అక్కడ పర్యటించి ప్రజలతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫారెస్ట్ అధికారులకు సమాచారం తెలియజేసి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఎలుగుబంటిని పట్టుకోవాలని తెలిపారు. మునిసిపల్ అధికారులకు అక్కడ ఉన్న స్థలాల యాజమానులకు నోటీసులు అందజేసి శుభ్రపరుచుకొనే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎలుగుబంటి సంతరించిన ప్రాంతాన్ని ఫారెస్ట్ ఆఫీసర్లు, వైసిపి నాయకులు పోరాళ్ళు శివ భీమనపల్లి దివాకర్ స్థానిక ప్రజలు పరిశీలించారు.

## ఘనంగా నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ ఆధ్వరంలో పార్టీ కార్యాలయం నుండి లక్ష్మి బజార్, వినాయక సర్కిల్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున యువత బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, గిరిమలప్ప, లాలేప్ప, పొరాళ్ల పురుషోత్తం, బుదూరు తిప్పేస్వామి,కేపి దొడ్డి నాగరాజు,దానవేంద్ర , ఉస్మాన్, సర్పంచులు రాజశేఖర్, అవులధట్ల వన్నూరుస్వామి, జంజురాంపల్లి వన్నీరుస్వామి ,రామంజీ, పెయితోట అంజి, ఇనాయత్, మల్లీ ,తెలుగు యువత అధ్యక్షుడు కురుబ రమేష్, బాయినేని నవీన్, మారుతి, వాల్మీకి అశోక్, బట్టి తిప్పేస్వామి, దాసరి సత్తి తదితరులు పాల్గొన్నారు.

## బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో

# నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**శింగనమల మేజర్ న్యూస్ :** శింగనమల నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యం లో బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వాల్మీకి కళ్యాణ మండపంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా టిడిపి నాయకులు కేక్ కట్ చేశారు. కార్యకర్తలకు అండగా నిలిచి నేను వున్నాను అని భరోసా ఇచ్చి ప్రజలకు అండగా నిలిచిన స్వర్గీయ నందమూరి తారకరామారావు మనవడు విజనరీ లీడర్ పెద్దాయన చంద్రబాబు నాయుడు అబ్బాయి తెలుగుదేశం యువ సారధి నారా లోకేష్ అన్న కి హృదయ పూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 6 మండలాల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మరియు శింగనమల మాజీ మండల కన్వీనర్ చితంబిరిదొర, గుర్రం లక్ష్మీనారాయణ, బోయ సత్తి, రహంతుల్లా, మట్లగొంది సర్పంచ్ రమేష్, జిల్లా తెలుగు యువత మాజీ కార్యదర్శి కాయల రాజశేఖర్ యాదవ్, నారాయణస్వామి, రాయల్ గోపాల్, ఎర్రి స్వామి, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉరవకొండ నుంచి తిరుగు ప్రయాణంలో వినతులు స్వీకరించిన ముఖ్యమంత్రి

- పలువురు బాధితులు తమ సమస్యల పరిష్కారం నిమిత్తం ముఖ్యమంత్రికి వినతి పత్రాలు అందజేత
- సత్వరమే ప్రభుత్వం తరపున సాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి
- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 7 మందికి ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి.



**అనంతపురము, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మంగళవారం అనంతపురం జిల్లాలోని ఉరవకొండ పర్యటనలో భాగంగా జూనియర్ కళాశాలలోని హెలిప్యాడ్ వద్ద ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వివిధ వర్గాల ప్రజల నుండి వినతుల్ని స్వీకరిస్తూ వారు చెప్పే మాటలను శ్రద్ధగా ఆలకించి వారి సమస్యల పరిష్కారంపై తక్షణమే స్పందించారు.

వెంటనే ప్రభుత్వం తరపున బాధితులకు సాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం రాత్రి అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 7 మంది బాధితులకు చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు.





గుంతకల్లుకు చెందిన టి.రాఘవేంద్ర ప్రమాదంలో శరీరం చచ్చుబడిపోయి కదలిక లేకుండా ఉండడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 2 లక్షల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ అందజేశారు.

ప్రకాశం జిల్లా బెస్తవారిపేట మండలం చిన్నఓబినాయన పల్లి గ్రామానికి చెందిన బాల గురువయ్య బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతుండడంతో 2 లక్షల రూపాయల చెక్కును బాధితుని చెల్లెలు బాలామణికి జిల్లా కలెక్టర్ అందజేశారు.

అనంతపురం జిల్లా నార్పల మండలం బి.పప్పూరు గ్రామానికి చెందిన గుర్రం మణికంఠ చిన్నప్పటి నుంచి మస్కులర్ డిస్ట్రఫీ (డిఎండి)తో బాధపడుతుండడంతో 1 లక్ష రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ అందించారు.

గుంతకల్లు పరిధిలోని మోదినాబాద్ కు చెందిన సి.ఆనంద్ Guillan barre syndromతో బాధపడుతుండడంతో మెడికల్ ఎక్స్‌పెన్సెస్ కోసం ఆర్థిక సహాయం అందిస్తూ 5 లక్షల 20 వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ అందించారు.

ఉరవకొండ మండలం సైషాన్ పల్లి గ్రామానికి చెందిన బి.ధనుష్ రామ్ D/o సురేష్ కళ్ళు లేని పాపకు 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయంకు సంబంధించిన చెక్ ను జిల్లా కలెక్టర్ అందించారు.

అనంతపురం నగరంలోని 6వ రోడ్డుకు చెందిన షేక్ బాబా ఫక్రుద్దీన్ ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ కావడంతో మెడికల్ రీయంబర్స్మెంట్ కింద 2 లక్షల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ అందజేశారు.

బెలుగుప్ప మండలం అవులన్న గ్రామానికి చెందిన ఉప్పర నరసింహులుకు తలకు గాయమై శాస్త్ర చికిత్స జరగడంతో ఆర్థిక సహాయం కింద 12 లక్షల రూపాయల చెక్కును బాధితులకు జిల్లా కలెక్టర్ అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బాధితులకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని ఉపయోగించుకోవాలని బాధితులకు సూచించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తమ సమస్యను చెప్పుకున్న వెంటనే తమను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రి దేవి, బాధితులు పాల్గొన్నారు.

అనంతపురం నగరంలోని 6వ రోడ్డుకు చెందిన షేక్ బాబా ఫక్రుద్దీన్ ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ కావడంతో మెడికల్ రీయంబర్స్మెంట్ కింద 2 లక్షల రూపాయల చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాత్రి బెలుగుప్ప మండలం అవులన్న గ్రామానికి చెందిన ఉప్పర నరసింహులుకు తలకు గాయమై శస్త్ర చికిత్స జరగడంతో ఆర్థిక సహాయం కింద 12 లక్షల రూపాయల చెక్కును బాధితులకు జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అందజేశారు.

## జిల్లా ఎస్పీ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన ఎస్సై శిక్షణ పూర్తి చేసుకున్న ఏఎస్ఐలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని 1989, 1990 బ్యాచ్ లకు చెందిన 31 మంది ఏఎస్ఐలు 45 రోజుల ఎస్సై శిక్షణ పూర్తి చేసుకున్నారు. వీరంతా ఈరోజు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఏ ఎస్ ఐ లు గా ఉన్న తమకు ఎస్ఐల శిక్షణ స్పీడుగా జరిగేలా చొరవ చూపిన ఎస్పీ గారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం... జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న అదనపు ఎస్పీలు ఆర్ .విజయ భాస్కర్ రెడ్డి, జి రామకృష్ణ లను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , సుధాకర్ రెడ్డి, తేజ్ పాల్, శ్రీనివాసుల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పర్యటించిన కేతిరెడ్డి సాయి ప్రతాప్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడపత్రి పట్టణ పరిధిలోని 32 వార్డులను మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం పథకాలు ప్రజలకు లబ్ది పొందుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే లక్ష్యం అన్నారుఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు లేపాక్షి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు24-01-2024 వ తేదీన ఉదయం 9-30 నిమిషములకు నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ బి.నరసింహ రాజు,ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.హెచ్.నరసింహమూర్తి మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేసినారు.అయితే చాలా రోజుల నుండి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఎవరిని పరిస్తుందో అని అనేకమంది ఎదురుచూస్తున్న తరుణంలో నేడు రానే వచ్చింది.ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్‌గా కర్ణం రమానందన్ ను ఎంపిక చేస్తున్నట్లు సమాచారం.


## బహిరంగ ప్రకటన

యావన్మందికి తెలియజేయడమేమనగా నా కక్షిదారుడైన **M/s. గోదావరి బిల్డర్స్ & డెవలపర్స్, అనంతపురము** అనువారు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని విక్రయ పత్రము నెంబర్లు 7604/2023 మరియు 8115/2023 ద్వారా రెండు ఐటములుగా విక్రయించుకొని స్వాధీన అనుభవంలో ఉంటూ అనంతపురము అహుడా సంస్థ ద్వారా బిల్డింగ్ పర్మిట్ ఆర్డర్స్ నెం. **1007/0019/B/ Anantapuramu / ANPRM/2023** & అప్రూవ్డ్ ప్లాన్ తేది : **03-05-2023** ద్వారా మూడు బ్లాక్స్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్ కట్టుటకు అనుమతి పొంది కట్టుచున్నారు. ఎవరికైనను ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచగలరు.

**షెడ్యూలు**

**ఐటమ్ నెం. 1 : (సేల్ డీడ్ నెం. 7604/2023)**

| సర్వే నెం. | ఎ.సి. | ఎ.సి. | హెచ్.యస్. | ఖాతా నెం. |
|---|---|---|---|---|
| 170/1బి | 3.38 పైకి | 2.13.3 | 0.863 | 577 |

**సరిహద్దులు : తూర్పు :** ఇదే సర్వే నెంబరులోని భూమి; **దక్షిణం :** సర్వే నెంబర్ : 170/2 భాస్కర్‌రెడ్డి మరియు గణేష్ రెడ్డి భూమి; **పడమర :** సర్వే నెం. 168, 169; **ఉత్తరం :** 30 అడుగుల రోడ్డు మరియు సర్వే నెం. 170/1ఎ.

**ఐటమ్ నెం. 2 : (సేల్ డీడ్ నెం. 8115/2023)**

| సర్వే నెం. | ఎ.సి. | ఎ.సి. | హెచ్.యస్. | ఖాతా నెం. |
|---|---|---|---|---|
| 170/1బి | 3.38 పైకి | 1.24.7 | 0.505 | 577 |

**సరిహద్దులు : తూర్పు :** 30 అడుగుల రోడ్డు మరియు సర్వే నెం. 65 పాపంపేట. **దక్షిణం :** సర్వే నెం. 170/2 భాస్కర్‌రెడ్డి మరియు గణేష్ రెడ్డి భూమి; **పడమర :** ఇదే సర్వే నెంబరులోని మేము విక్రయించుకున్న భూమి; **ఉత్తరం :** 30 అడుగుల రోడ్డు మరియు సర్వే నెం. 170/1ఎ.

ఇట్లు : **జె. చిత్తరంజన్**, అడ్వకేట్, అనంతపురము. సెల్ : 9440222366

### జేయల్ మురళీధర్ ఆధ్వర్యంలో

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యంగ్ డైనమిక్ లీడర్, యువగళం సారథి,యూత్ ఐకాన్, పీపుల్స్ లీడర్ నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ,మరియు అర్బన్ బ్యాంకు చైర్మన్ జె.ఎల్.మురళీధర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి సీనియర్ రాష్ట్ర నాయకులు గడ్డం సుబ్రమణ్యం అర్బన్ బ్యాంక్ లో కేక్ కట్ చేసి యువత ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టారు. ప్రభుత్వ హస్పిటల్ లో రోగులకు పాలు బ్రెడ్డు పంపిణీ చేయడం ,కురుగుంట లోని అంద వికలాంగుల ఆశ్రమాల్లో అన్నదానం, దుస్తుల పంపిణీ చేశారు.మా నాయకుడు ఆయురోగ్యాలతో పది కాలాల పాటు ప్రజలకు సేవ చేయాలని రైల్వే ఫీడర్ రోడ్ నందలి గణపతి దేవాలయం లో పూజలు చేయడం జరిగింది,ఈ కార్యక్రమం లో బ్యాంక్ డైరెక్టర్ దేరంగుల వెంకటాద్రి వి.జీ.లోకనాథ్ మణి సుబ్రమణ్యం, ఎన్.బి.కె ఫ్యాన్స్ అధ్యక్షులు శ్రీధర్ రాయల్, అనిల్ నాయుడు, సునీల్ రాయల్, శంకర్ నారాయణ, ఉదయ్ కుమార్, మహమ్మద్ ఖాజా, అకుల్ యాదవ్, నారాయణ రాయల్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులను ఆదుకోవాలి

•మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి

• గుత్తి మార్కెట్ యార్డ్ ముట్టడి



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పత్తి రైతులు ఆదుకోవాలని మున్సిపల్ చైర్మన్ చేసి ప్రభాకర్ రెడ్డి రైతులతో కలిసి నిరసన చేపట్టారు. తాడిపత్రి మునిసిపల్ ఛైర్మెన్ జెసి ప్రభాకర్ రెడ్డి పెద్దవడుగూరు లో తలపెట్టిన యువ చైతన్య బసు యాత్ర చేస్తున్న విషయం విధితమే. మండలం లో పత్తి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్న విషయాన్ని గమనించిన జెసి ప్రభాకర్ రెడ్డి సమస్య పరిష్కారం కోసం మంగళవారం గుత్తి మార్కెట్ యార్డ్ ని రైతులతో కలిసి ముట్టడించారు. వారు పేర్కొన్న నాణ్యతా ప్రమాణాలా ప్రకారం పెద్దవడుగూరులో కిలో పత్తిని కూడా సి.సి.ఐ కొనలేదని, రాష్ట్ర ప్రభుత్వమే పత్తిని కొని రైతులని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అక్కడి నుంచి కాసేపల్లి టోల్ గేట్ వద్ద జాతీయ రహదారి మీద బేటాయించడం తో పెద్ద ఎత్తున వాహనాలతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఒకవైపు జగన్ ఉరవకొండ పర్యటన లో ఉండగా జిల్లాలో జెసి చేపట్టిన నిరసన సంచలనంగా మారింది.

### దక్షిణ భారతదేశ చెస్ పోటీలకు ఎంపికైన మెడికో దీపక్

అభినందించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్

ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఈనెల 26 నుంచి 28 వరకు తిరుచు రాపల్లి భారతీదాసన్ యూనివర్సిటీలో జరిగే దక్షిణ భారత దేశ అంతర విశ్వవి ద్యాలయాల చెస్ పోటీలకు అనంత వైద్య కళాశాల మొదటి సంవత్సరం వైద్య విద్యార్థి బి.దీపక్ ఎంపికైనట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొదటి సంవత్సరంలోనే దీపక్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ పోటీలలో ప్రథమ స్థానం సంపాదించి దక్షిణ భారతదేశ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వైద్య విద్యార్థి దీపక్ ను తన చాంబర్ లో అభినందించారు. చదువుతోపాటు క్రీడలలో కూడా వైద్య విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నారని, వారిలోని క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న మెడికల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్ అభినందనీయుడన్నారు. ఈ సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్ వైద్య విద్యార్థి బి దీపక్ పాల్గొన్నారు

### తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఈ రోజు మన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తనయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా అనంతపురం అర్బన్ ఇంచార్జి వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి ఆర్ట్స్ కళాశాల ఎన్టీఆర్ విగ్రహం దాక పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహిస్తూ రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ని సీఎం గా అనంతపురం అర్బన్ లో వైకుంఠం ప్రభాకర చౌదరి గారిని ఎమ్మెల్యే గా గొప్ప మెజారిటీ తో గెలిపించుకుంటాము అంటూ కేరింతాలు వేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవటం జరిగింది.





## రానున్న ఎన్నికల్లో మీ బిడ్డ జగన్‌కు అండగా నిలవాలి

మొదటి పేజీ తరువాయి

చెల్లించినట్లు పేర్కొన్నారు. దేశ చరిత్రలో మహిళా సాధికారతకు ఇంత బాధ్యత వహించి పనిచేసిన ప్రభుత్వం ఎక్కడ ఎన్నడు కనిపించలేదని చెప్పారు. ఇప్పటికే పొదుపు సంఘాలకు మూడు విడతల్లో రూ.19,170 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు. ఆఖరిగా నాలుగో దఫాతో కలిసి రూ.25,570 కోట్లు అక్కా చెల్లెమ్మల ఖాతాలకు జమ చేసి వారి రుణం తీర్చుకున్నానని సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం మీ బిడ్డ జగన్ ఎంతగానో కృషి చేశారని, ఇందులో భాగంగా జగనన్న అమ్మఒడి కింద 26.067 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. వైయస్సార్ ఆసరా ద్వారా 79 లక్షల పొదుపు సంఘాల మహిళలకు రూ.25,570 కోట్లు మేలు జరిగిందని చెప్పారు. వైయస్సార్ చేయూత పథకం ద్వారా 31.27 లక్షల మంది మహిళలకు రూ.14.129 కోట్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. 31 లక్షల మంది మహిళలకు ఇంటి నివాస స్థలాలను మంజూరు చేసి, అందులో 22 లక్షల ఇంటి నిర్మాణాలు చేపట్టి నందుకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. సున్నా వడ్డీ కింద 1.05 కోట్ల మందికి రూ.4968 కోట్లు సాయం అందించినట్లు పేర్కొన్నారు. విద్యా దీవెన కింద రూ .11.900 కోట్లు, వసతి దీవెన కింద రూ.4,275 కోట్లు విద్యార్థుల తల్లులకు ఖర్చు చేసినట్లు తెలిపారు. సంక్షేమ పథకాల్లో, రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లతోపాటు అన్ని వర్గాల మహిళలకు పెద్దపీట వేసిన ఘనత మీ బిడ్డ జగన్ ప్రభుత్వానిదేనని తెలిపారు. సంక్షేమ పథకాల ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల మహిళలతోపాటు అర్హత కలిగిన ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. దిశా యాప్‌ను ప్రవేశపెట్టి మహిళలకు రక్షణ కల్పించినట్లు వారికి అండగా నిలిచినట్లు తెలిపారు. చంద్రబాబు పాలనలో అమ్మఒడి, రైతు భరోసా, వైయస్సార్ కానుక, వైఎస్ఆర్ చేయూత, విద్యా దీవెన, వసతి దీవెన లాంటి పథకాలు ఎందుకు అమలు చేయలేకపోయారని ప్రతిపక్ష నేతను సూటిగా ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం గెలుపే లక్ష్యంగా పనిచేసి, నీ బిడ్డ జగన్ ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత మీ అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి, భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు కే.వి ఉషాశ్రీచరణ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ముత్యాలనాయుడు, జిల్లా కలెక్టర్ ఎం గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీలు మంగమ్మ, శివరామిరెడ్డి, రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు మాలగుండ్ల శంకర నారాయణ, అనంత వెంకట రామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఏపీఐఐసీ చైర్ పర్సన్ మెట్టు గోవింద రెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి, ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తలశిల రఘురాం, ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ మంజుల, ఎడిసిసి బ్యాంక్ చైర్ పర్సన్ లిఖిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఉమాదేవి, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ మేడా రామలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద ఎత్తున పొదుపు సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





## పరిటాల రవి 19వ వర్ధంతికి భారీగా ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా పరిటాల ఘాట్ ను ప్రత్యేకంగా తెప్పించిన పూలతో అందంగా అలంకరిస్తారు. అలాగే వేలాది మందికి అన్నదానం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లను మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిటాల రవి మరణించి 19ఏళ్లు అవుతున్నప్పటికీ.. ప్రజల గుండెల్లో ఆయన ఇప్పటికీ జీవించే ఉన్నారని అన్నారు. అందుకే ప్రతి ఏటా వర్ధంతికి భారీ స్థాయిలో అభిమానులు తరలివచ్చి అయన ఘాట్ వద్ద నివాళి అర్పిస్తారని తెలిపారు. ప్రజలు మాపై చూపిస్తున్న ప్రేమ.. తమపై మరింత బాధ్యత పెంచుతోందన్నారు. ఈ ఏడాది వర్ధంతిని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించుకున్న తర్వాత వెంకటాపురం రావాలని వారు విజ్ఞప్తి చేశారు. టిడిపి నాయకులు, పరిటాల అభిమానులు వేలాదిగా తరలివస్తున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు.

## ముఖ్య మంత్రి ని కలిసిన పామిడి వీరా



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ ఆసరా కార్యక్రమంలో భాగంగా అనంత పురం జిల్లా ఉరవకొండలో వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి విచ్చేసిన సీఎం వైయస్. జగన్మోహన్ రెడ్డి ని వఎ.డి.సి.సి బ్యాంకు చైర్మన్ లిఖిత ఎ.డి.సి.సి బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరా ర్యాదపూర్వకంగా కలిశారు.

### పట్టణంలోని పోరాట కాలనీలో పర్యటించిన కొత్తపల్లి మల్లికార్జున

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని పోరాట కాలనీలో మంగళవారం తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు పర్యటించారు. కౌన్సిలర్లు 11వ వార్డులో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో భాగంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మహాశక్తి పథకం క్రింద ప్రతి ఒక్క మహిళకు 18 నుండి 59 సంవత్సరాల వరకు సంవత్సరానికి 15వేలు రూపాయలు తదితర పథకాలను వివరిస్తూ పర్యటించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రహీం కౌన్సిలర్లు విజయ్ కుమార్ ,మల్లికార్జున, షేక్షావలి ,తలారి అరుణ, జింక లక్ష్మీదేవి, రేష్మ పర్వీన్, జ్యోతి ,తెలుగుదేశం పార్టీ నాయకులు బబ్లు కంబగిరి రాముడు బూర్గుల రాముడు ఉస్మాన్ హాజీ పాల్గొన్నారు.



## కృషి విజ్ఞాన కేంద్రానికి
# 50 ఎకరాల భూమి కేటాయించండి



పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పరిసర ప్రాంతాలలో కృషి విజ్ఞాన కేంద్ర నిర్మాణానికి 50 ఎకరాల భూమిని కేటాయించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కోరారు. మంగళవారం సత్యసాయి విమానాశ్రయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన రమణారెడ్డి ఆయనకు వినతి పత్రం అందజేశారు. నూతనంగా ఏర్పాటైన సత్యసాయి జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు 50 ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. కృషి విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని కేటాయిస్తే కేంద్రం నిర్మాణానికి మార్గం సుగమం అవుతుందన్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అడిషనల్ సెక్రటరీ భరత్ గుప్తాకు వీటిని పరిశీలించాలని ఆదేశించారని రమణారెడ్డి పేర్కొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డి పర్యటనకు ముఖం చాటేసిన కౌన్సిలర్లు



కదిరిటౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళవారం కదిరి పట్టణంలో పర్యటించారు. మంత్రి పర్యటన సందర్భంగా మాజీ పట్టణాధ్యక్షుడు, వైసీపీ కౌన్సిలర్లు ముఖం చాటేశారు. ఇప్పటికే గత రెండు సార్లు మంత్రిపెద్దిరెడ్డి కదిరి పట్టణంలో పర్యటించగా, వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు పట్టించుకోకుండా తమ అసమ్మతిని తీవ్రంగానే వ్యక్త పరిచారు. వైసీపీ అధిష్టానం ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. సిద్దారెడ్డి, కదిరి నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో చర్చించకుండా ఏకపక్షంగా నూతన సమన్వయకర్తను నియమించడంపై ఎమ్మెల్యేతో పాటు కౌన్సిలర్లు, పలువురు ప్రజా ప్రతినిధులు మంత్రి, అధిష్టానం తీరుపై మండి పడుతున్నారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి మంత్రి అపసోపాలు పడాల్సివస్తోంది. ఓ వైపు నాయకులు ప్రతి పక్ష తెలుగుదేశం పార్టీలోకి చేరిపోతుండగా.. మరికొందరు వేచి చూసే దోరణిలో ఉన్నారు. దీనికి తోడు మంగళవారం మంత్రి పర్యటన సందర్భంగా మాజీ పట్టణాధ్యక్షుడు కె.ఎస్. బహావుద్దీన్, పట్టణాధ్యక్షుడు కొలిమి జిలాన్, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ నూరుల్లా, కౌన్సిలర్లు కృషాకర్‌రెడ్డి, రంగారెడ్డి, ఫయాజ్, ఖాసీం, రంప్రసాద్, మహమ్మద్, ఆవులస్వామి, ఇతర వైసీపీ నాయకులు ముఖం చాటేసి, పట్టణంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఏదీ ఏమైనా వైసీపీలో అసమ్మతి మరింతగా పెరిగే అవకాశం ఉందని కొందరు నాయకులు పేర్కొన్నారు.

## ఘనంగా టిడిపి యువ నేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు



తనకల్లు,మేజర్ న్యూస్ : మండలం కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళ వారం బాణా సంచా పేలుస్తూ, కేరింతల మధ్య కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడు తూ యువతరానికి పునాదులు వేస్తూ ప్రజల అభ్యున్నతి ధ్యేయంగా భావితరాల భవిష్యత్తు బాసటలు వేస్తూ దిశగా ముందు కు సాగుతున్న నారా లోకేష కు భగవం తుడు ఆయురా రోగ్యాలతో తుల తూగుతూ ఇలాంటి మరెన్నో జన్మదినం కార్యక్రమాలు జరుపు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు తోట సరోజమ్మ, శోభారాణి, సోంపాలెం నాగభూ షణం,మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జిలు పిజి మల్లికార్జున, జరిపిటి రవి, శ్రీధర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వాల్మీకి అశోక్, ఎస్సీ సెల్ చిన్నప్ప, మైనార్టీ సెల్ దస్తగిరి, జియావుల్లా, వార్డు నెంబర్ దాము, ప్రసాద్, వి. రమణ , లాలూ సాబ్, ఫకీర్ సాబ్, రామచంద్ర, మస్తాన్, నారాయణ స్వామి, శంకర్ నాయుడు, శ్రీరాములు, లక్ష్మీనా రాయణ, చిన్న కుల్లాయప్ప, ఓబులేసు, చంద్రప్ప లక్ష్మన్న రమణ, శ్రీనివాసులు, శ్రీరా ములు, రామాంజులు, వెంకటరమణ, కిష్టప్ప, నరసింహులు, రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూదరులు అరెస్ట్

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలంలోని గొట్టు గురికి గ్రామం పొలిమేరలో పరిసర ప్రాంతం శివారు లో జూదామాడుతున్న సమాచారం తెలుసుకున్న ఎస్ఐ మధు రామచంద్రుడు పోలీసు సిబ్బందితో కలిసి జూదమాడుతున్న స్తావరంపైమంగళవారం దాడులు నిర్వహించారు.దాడుల్లో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.5600 ల నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసామన్నారు. మండలంలో జూదలను ప్రోత్సహించిన, ఆడిన, మట్కా చీటీలు రాసిన, కర్ణాటక మద్యంను అక్రమంగా అమ్మిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.



ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

## సత్య సాయి విమానాశ్రయంలో
# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం.

పుట్టపర్తి. మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాలోని ఉరవకొండ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంగళవారం ఉదయం సత్యసాయి విమానాశ్రయానికి విచ్చేయగా ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక విమానం ద్వారా గన్నవరం నుంచి సత్యసాయి విమానాశ్రయానికి విచ్చేశారు. సత్య సాయి విమానాశ్రయంలో ముఖ్యమంత్రి కి గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, పుట్టపర్తి, మడకశిర ఎమ్మెల్యేలు శ్రీధర్ రెడ్డి, తిప్పేస్వామి తో పాటు సత్య సాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎస్పీ మాధవరెడ్డి తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. సత్య సాయి విమానాశ్రయంలో సిద్ధంగా ఉన్న ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో కలిసి ఉరవకొండకు వెళ్లారు. ఉరవకొండ కార్యక్రమం అనంతరం సాయంత్రం 4:40 గంటలకు హెలికాప్టర్ ద్వారా పుట్టపర్తికి చేరుకున్న ముఖ్యమంత్రి అయిదు గంటలకు విమానం ద్వారా గన్నవరం వెళ్లారు.

**సతీమణి భారతితో కలిసి పయనం:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సత్యసాయి విమానాశ్రయం నుంచి భార్య భారతి తో. కలిసి గన్నవరం బయలుదేరి వెళ్లారు. పులివెందుల నుంచి రహదారి మార్గం గుండా ముఖ్యమంత్రి సతీమణి భారతి సత్యసాయి విమానాశ్రయానికి నాలుగు గంటలకు విచ్చేశారు. ముఖ్యమంత్రి ఉరవకొండ నుంచి విమానాశ్రయానికి వచ్చిన తర్వాత ఇద్దరు కలిసి గన్నవరం బయలుదేరి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ముఖ్యమంత్రి కి పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, హిందూపురం పార్లమెంటు సభ్యులు గోరంట్ల మాధవ్, వీడ్కోలు పలికారు.

## 28,127 సంఘాలలోని సభ్యులకు
# రూ.215.63 కోట్ల లబ్ధి

### జిల్లా కలెక్టర్ అరుణ బాబు



పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో 28,127 సంఘాలలోని 2,77,571 మంది సభ్యులకు రూ.215.63 కోట్ల లబ్ధి చేకూరినట్టు జిల్లా కలెక్టర్ అరుణ బాబు పేర్కొన్నారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆధ్వర్యంలో వైయస్సార్ ఆసరా పథకం కింద నాలుగో విడత కింద మంజూరైన నిధులకు సంబంధించి మెగా చెక్కును విడుదల అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా పథకం వల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల యొక్క ఆర్థిక పురోభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి కుటుంబాలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొని రావడం జరిగిందన్నారు. ఆసరా పథకం కింద 2020 సెప్టెంబర్ 11వ తేదీన మొదటి విడతలో భాగంగా జిల్లాలో 27,941 సంఘాల సభ్యులకు రూ.214.37 కోట్లు లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. రెండవ విడతలో భాగంగా 2021 అక్టోబర్ 7వ తేదీన జిల్లాలో 28,071 సంఘాల సభ్యులకు 217.11 కోట్ల రూపాయలు లబ్ధి కలిగిందన్నారు. మూడో విడత 28,127 మహిళా సంఘాలకు.216.55 కోట్లు అందజేయడం జరిగిందని తెలిపారు. అక్క చెల్లెమ్మల జీవితాల్లో మరిన్ని కాంతులు తీసుకు రావాలని, వారి కుటుంబానికి సుస్థిరమైన ఆదాయం రావాలని, వారు సృష్టించుకునే వ్యాపార మరియు జీవనోపాధి అవకాశాలకు ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని ఉపయోగించుకొని వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ లక్షాధికారులు కావాలనే మంచి ఆలోచనతో వైఎస్సార్ ఆసరా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## భవిష్యత్ తరాలకు గొప్ప నాయకుడు
# నారా లోకేష్ : మాజీ ఎమ్మెల్యే ఈరన్న



మడకశిర మేజర్ న్యూస్ : భావితరాలకు భవిష్యత్తును అందించే మహోన్నత వ్యక్తి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అని మాజీ ఎమ్మెల్యే ఈరన్న అభివర్ణించారు.పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తనయుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరిం చుకొని మంగళవారం ఈరన్న, ఆయన తనయుడు డాక్టర్ సునీల్ కుమార్ నేతృత్వంలో తెలుగు తమ్ముళ్ళు సంబరాలను తలపించేలా వేడుకలను అట్టహాసంగా జరుపుకున్నారు. తొలుత పట్టణంలోని పాత పోస్టాఫీసు వద్ద వుంటున్న పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి మార్గమధ్య ఎన్టీఆర్, అంబేద్కర్, వాల్మీకి, విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించి ర్యాలీ ముందుకు సాగిపోతూ పట్టణ పరిధిలోని తులసీదామా వృద్ధాశ్రమంకు చేరుకుంది. వృద్ధాశ్రమంలో కొలువుదీరిన దేవతా మృతులకు ప్రత్యేక పూజలు చేయించి చినబాబు నారా లోకేష్ నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలను పురస్క రించుకొని వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులతో పాటు పార్టీ కార్యకర్తల నడుమ కేక్ ను కట్ చేసి లోకేష్ కి పుట్టినరోజుశుభాకాంక్షలుతెలిపారు. అనంతరం వృద్ధాశ్రమంలో వుంటున్న వృద్దులకు మాజీ శాసన సభ్యులు ఈరన్న , తనయుడు డా" సునీల్ కుమార్ స్వహస్తాలతో భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ యువ గళం పాదయాత్ర ద్వారా నారాలోకేష్ రాష్ట్రంలో ఉన్న ప్రజా సమస్య లపై పూర్తిస్థాయిలో అవగాహన కొచ్చారని, వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువగళం ద్వారా గుర్తించినటువంటి ప్రజాసమస్యలను తక్షణమే పరిష్కర చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీలు, మాజీసర్పంచులు, మాజీఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో
## వైసీపీలో చేరిన వజ్ర భాస్కర్‌రెడ్డి

కదిరి, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండలో నిర్వహించిన వైఎస్ఆర్ చేయూత కార్యక్రమానికి హాజరు కాగా.. సీఎం సమక్షంలో కదిరి పట్టణానికి చెందిన వజ్ర భాస్కర్‌రెడ్డి వైఎస్ఆర్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగానే ముఖ్యమంత్రికి వజ్ర భాస్కర్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేశారు. రెండు రోజుల క్రితం వజ్ర భాస్కర్‌రెడ్డి బీజేపీకి రాజీనామా చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షులుగా వజ్ర భాస్కర్‌రెడ్డి ఉంటూ ఆ పార్టీని బలోపేతం చేశారు. అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై వైసీపీలో చేరినట్లు పేర్కొన్నారు. వైసీపీలో చేరిన వజ్రకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించడంతో పాటు, అభినందనలు తెలిపారు. రానున్న రోజులలో వజ్ర భాస్కర్‌రెడ్డి అనుచరులు వైసీపీలో చేరే అవకాశం ఉంది.

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి - చరణ్ రెడ్డి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు, కులమతాలకు అతీతంగా, పార్టీలకతీతంగా, అన్ని వర్గాలకు అందుతున్నాయని జగనన్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని, పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థి ఉషాశ్రీ చరణ్ ని గెలిపించాలని మహిళా స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి గోరంట్ల మండలంలో ముమ్మరంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం గోరంట్ల మండలంలోని గౌని వారి పల్లి పంచాయతీలో గల గౌనివారిపల్లి సీనపల్లి, కమ్మలవాండ్లపల్లి, భగవంతంపల్లి, చెట్లమొరంపల్లి గ్రామాలలో పర్యటించి, వాడవాడల గడపగడపకు వెళుతూ, అక్కా, చెల్లి ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి, అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ అందరికీ చేతులెత్తి నమస్కరిస్తూ ముమ్మరంగా పర్యటిస్తున్నారు. గ్రామ గ్రామాన ఉష శ్రీ చరణ్ రెడ్డికి ప్రజలు హారతులు పట్టి ఘన స్వాగతం పలుకుతున్నారు. వైసిపి నాయకులు బాణాసంచా పెంచుతూ గజమాలలతో ఘనంగా సన్మానం చేశారు. అదేవిధంగా శినంపల్లి గ్రామంలో ఎగువ ప్రాంతానికి నీరు రావడంలేదని, వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో నీటి సమస్య ఏర్పడిందని చరణ్ రెడ్డికి మహిళలు తెలిపిన తక్షణం వెంటనే ఎంపీడీవో రఘునాథ్ గుప్తాకు సమస్యను ఫోన్ ద్వారా తెలిపి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు, గౌని వారిపల్లి పంచాయతీలో సర్పంచ్ ప్రభావతి ఆది, మరియు ఎంపీటీసీ సునంద విజయసింహారెడ్డి ఆధ్వర్యంలో భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. అలాగే కమ్మలవాండ్లపల్లి గ్రామంలో వైసిపి నాయకులు కిరణ్ బాబు తో పాటు వెంకటేష్, సీనంపల్లిలో రమనప్ప ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బాబురెడ్డి, మధుసూదన్ రెడ్డి, డీలర్ నారాయణ, స్కూల్ కమిటీ చైర్మన్ లు సోము, సానే శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మన్న తో పాటు మూర్తి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, కామగారెడ్డిపల్లి గోవింద రెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రఘురాం రెడ్డి, అగ్రి చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, శేఖర్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రకృద్దిన్, మేదర కార్పొరేషన్ డైరెక్టర్ మేదర శంకర, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, మండల కో ఆప్షన్ అబ్దుల్ జబ్బర్, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట శివారెడ్డి, నార్సింపల్లి హరినాథ్ రెడ్డి, మల్లెల ఆచారి,పులేరు సర్పంచ్ ప్రభాకర్ రావు, రామాంజనేయులు, బుల్లెట్ బాబు, శ్రీరాములు, వాసుదేవ నాయక్, సరోజ నాగే నాయక్, రంగారెడ్డి, పులేరు ఉప సర్పంచ్ శ్రీనివాసులు, నాగరాజు, రామ చంద్రారెడ్డి, జడ్పికో ఆప్షన్ డాక్టర్ భాషా, పాలసముద్రం చిన్న గంగప్ప, గోవిందరెడ్డి, వీర నారాయణరెడ్డి, నరేంద్ర రెడ్డి, అగ్రి డైరెక్టర్ లక్ష్మీరెడ్డి, ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. 41వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా బస్టాండ& ప్రాంగణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఈ వేడుకలను చేపట్టారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం పెనుకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులుబ బికె పార్థసారథి తనయుడు బికె సాయి కళ్యాణ్ చేతుల మీదుగా కేకును కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. తెలుగుదేశం జిందాబాద్, చంద్రబాబునాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, లోకేశ్ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కుప్పం నుండి విశాఖపట్టణం వరకు నారాలోకేశ్ పాదయాత్ర చేపట్టి ప్రజా సమస్యలను, ప్రజా అవసరాలను గుర్తించడం జరిగిందని, తెలుగుదేశం అధికారంలోకి రాగానే ప్రజల కష్టనష్టాలను తీర్చడం జరుగుతుందని ప్రజలకు మరింత సేవ చేయడానికి ఆ దేవుడు ఆయనకు నిండు నూరేళ్లు ఆయుష్షును ఇవ్వాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, మైనార్టీ సెల్ యువ నాయకులు ఉమర్ ఖాన్, పాలసముద్రం మనోహర్, హరిశ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటరంగారెడ్డి, వీరే వేణుగోపాల్, బొబ్బిలి రామ్మోహన్, కన్నారెడ్డి, అజమతుల్లా, రవితో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలను పాటించాలి :సీఐ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** వాహనదారులందరూ కూడా రోడ్డు భద్రత నియమ నిబంధనను ప్రతి ఒక్కరూ పాటించాలని వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు కూడలిలో ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అతివేగం ప్రమాదానికి అవకాశం ఉంటుందని, నెమ్మదిగా వెళ్ళినప్పుడే సుఖవంతమైన ప్రయాణం లభిస్తుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు. సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, సీటు బెల్టు తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. సీటు బెల్టు ధరించడం వలన ప్రమాదం జరిగినప్పుడు ప్రమాద తీవ్రత గణనీయంగా తగ్గే అవకాశం ఉందని తెలిపారు. సెల్ఫోన్ అవకాశం ఉన్నప్పుడు మాత్రమే ఉపయోగించాలని దానిని అతిగా వాడితే ప్రమాదకరంగా అందరి జీవితాలను ఆక్రమిస్తుంది అని తెలిపారు. సెల్ఫోన్ మాటలు వరకు మాత్రమే పరిమితం చేయాలని అప్పుడే మీ ప్రయాణం సురక్షితం అవుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనదారులతోపాటు బాటసారుల యొక్క ప్రాణాలు కూడా పోతాయని తెలిపారు. మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి ప్రమాదాలకు గురై అంగవైకల్యంతో లేదా మీ మరణముతో మీ కుటుంబాన్ని శిక్షించకండి అని తెలిపారు. తదుపరి రోడ్డు అవేర్నెస్ యొక్క కరపత్రాలను ప్రజలకు వాహనదారులకు పంపిణీ చేశారు.

## నియోజకవర్గస్థాయి పోటీలు

**- మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాల క్రీడా మైదానంలో ఈ నెల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వారి ఉత్తర్వులు మేరకు ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమానికి సంబంధించి ఇంతవరకు వార్డు సచివాలయ స్థాయి మండల స్థాయిలో విజయం సాధించిన వారికి నియోజకవర్గస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలోని ధర్మవరం అర్బన్ రూరల్ బత్తలపల్లి తాడిమర్రి ముదిగుబ్బ మండలాలకు సంబంధించిన వారికి మహిళలకు 5 క్రీడా పోటీలు పురుషులకు 5 క్రీడా పోటీలు మొత్తం 50 గేమ్స్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ నియోజకవర్గ స్థాయిలో క్రికెట్, వాలీబాల్, కో కో, కబడ్డీ, బ్యాట్మింటన్ క్రీడలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వ బాలుర కళాశాల క్రీడా మైదానములో క్రికెట్, వాలీబాల్, ఆర్డిటి క్రీడా మైదానం నందు కోకో, కబడి, అలాగే కళాజ్యోతి నందు బ్యాడ్మింటన్ నిర్వహిస్తామని తెలిపారు. సకాలంలో క్రీడాకారులు తెలిపినచోట్ల చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎల్లమ్మను దర్శించుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం కొత్తగాది కుంట గ్రామంలో నెలరోజుల నుంచి ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. నేటితో 41 రోజులు పూజా కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత గ్రామస్తులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, గ్రామస్తులు జ్యోతులు బాణాలతో అమ్మవారికి స్వాగతం పలికారు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు పరిటాల సాయి తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ను జిల్లా రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గంటాపురం జగ్గు, తెదేపా బీసీ సెల్ అధికార ప్రతినిధి ముస్తూరు సాంబ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాస్తూ దినదిన అభివృద్ధి చెందుతున్న నేటి దినపత్రిక సూర్య మరింత ఉన్నతి శిఖరాలను చేరుకోవాలని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ నాయుడు, రామకృష్ణ, ఈడిగ మారుతి, గుజ్జల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తెదేపా నాయకులు



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ను బత్తలపల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నాయకులు గోనుగుంట్ల నారాయణరెడ్డి, చల్లా శ్రీనివాస్ , సంఘాల సూరి, కాకర్ల సురేంద్ర, ముల్లకూరు అయ్యప్ప లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాస్తూ దినదిన అభివృద్ధి చెందుతున్న నేటి దినపత్రిక సూర్య మరింత ఉన్నతి శిఖరాలను చేరుకోవాలని ఆశిస్తున్నామని తెలిపారు.

## గ్రామ ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం

**- మండల వైద్యాధికారి పుష్పలత**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గ్రామ ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యము అని మండల వైద్యాధికారి పుష్పలత పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పోతుల నాగేపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రెండవ విడత జరిగింది. అనంతరం మండల వైద్యాధికారి పుష్పలత మాట్లాడుతూ ఈ సురక్ష కార్యక్రమములో 375 మందికి వైద్య చికిత్సలను అందించి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. అంతేకాకుండా ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ నివేదిత, డాక్టర్ వెంకటేశ్వర్లు చేత వైద్య చికిత్సలను అందించి విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో- నబి, పంచాయతీ కార్యదర్శి మురళి, సర్పంచు మౌనిక, సిహెచ్ఓ కళావతి, హెల్త్ సూపర్వైజర్లు, ఎంఎల్ హెచ్పి లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు డ్రైవర్ల దినోత్సవం

**కదిరి, మేజర్ న్యూస్ :** తమ వ్యక్తిగత జీవి తాన్ని కూడా త్యాగం చేసి, మంచి డ్రైవింగ్ పద్ధతులలో రోడ్లపై బస్సులు నడుపు తూ ప్రయాణికులను సురక్షి తముగా గమ్యస్థా నాలకు చేరుస్తున్న డ్రైవర్లను సన్మానం చేస్తూ బహుమతు లను అందజేస్తామని కదిరి డిపోమేనేజరు బి.మైనోద్దీన్ తెలిపారు. ఈ మేరకు కదిరి డిపోలోని ప్రతి డ్రైవర్ యొక్క సేవాని రతిని కొనియాడా రు. వారి సేవలకు కృతజ్ఞ తలు తెలియజే స్తామని డిఎం పేర్కొ న్నారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు భద్రతా మాసోత్స వములో ఎలాంటి ప్రమాదా లు డ్యూ టీలు నిర్వహించిన 56 మంది డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.1200.00 ప్రకారము రూ.67200.00 లను జిల్లా ప్రజారవాణా అధికారి మధుసూదన్ మంజూరు చేశారని, ఈ నగదు అవార్డు లను ఈ నెల 31 వతే ది వారి బ్యాంక్ అకౌంట్స్ లో జమచే స్తున్నామని డిపో మేనేజరు తెలిపారు.

## ఘనంగా యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**కదిరి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ జన్మదిన వేడుకలను మంగళ వారం కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ నివాసంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహిం చారు. నారా లోకేష్ జన్మదిన వేడుకలలో భాగంగా పెద్ద కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కదిరి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, జిల్లా ఉపాధ్యక్షులు మోపు రిశెట్టి చంద్రశేఖర్, మహిళా నాయకు రాలు పర్వీన్ భాను, కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా, సావిత్రమ్మ, టిఎన్టియుసి ఖాతబ్, సిరాజ్, కాటం మనోజ్, బాబయ్య, రాజేంద్ర నాయుడు, మందాల గోపాల్ నాయుడు, హైదర్ వలీ, తెలుగు యువత శ్రీనివాసులు, హనుమంతు, దిల్దార్, రమణ, షానవాజ్, షాకీర్, రమణమ్మ, గంగరత్నమ్మ, ప్రేమలత, కుమారి, ఫరీదా తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ వీడి టీడీపీలోకి చేరిక : ఆహ్వానించిన మాజీ మంత్రి పల్లె



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజక వర్గంలోని బుక్క పట్నం మండలం గసిక వారి పల్లికి చెందిన 7 వైసీపీ కుటుంబాలు టీడీపీలోకి చేరాయి. మంగళవారం నల్ల మాడ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన జయహో బీసీ సద స్సులో నియోజక వర్గ టీడీపీ ఇన్చార్జ్ ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో పార్టీలోకి గసికవారి పల్లి కి చెందిన టీడీపీ నాయ కులు రమేష్ ,వాల్మీకి గంగాధర్ అధ్వర్యంలో వైసీపీ నుంచి టీడీపీ లోకి చేరిన రమణ , హరి, సోము, శేఖర్ , ముని, తిరుపాల్ లు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## నేడు సర్వసభ్య సమావేశం

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యా లయం నందు నేడు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆదినా రాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండ లంలోని అన్ని శాఖల అధికారులు, సర్పం చులు, ఎంపీటీసీలు హాజరుకావాలని కోరారు.

## గుండుమల సమక్షంలో టిడిపిలోకి చేరిన చాపర్లపల్లి వాసులు

**మడకశిర మేజర్ న్యూస్ :** పాలక పార్టీని వీడి పలువురు టిడిపినియోజక వర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి సమక్షంలో పసుపు కండువా కప్పుకున్నారు. మంగళవార బాలాజీ నగర్ లో వుంటున్న పార్టీ కార్యాలయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గుండుమల నేతృత్వంలో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా మండలం పరిధిలోని సి చాపర్లపల్లి గ్రామానికీ చెందిన బాలకృష్ణ , మడకశిర పట్టానికి చెందిన వైఎస్ఆర్ నాయకులు రిటైర్డు కోర్టు అటెండర్ హనుమం తరాయప్ప, నాగరాజు, వారి అనుచర గణం వైకాపాకు రాజీనామా చేసి గుండుమల తిప్పేస్వామి సమక్షంలో టీడీపీ లోకి చేరారు. పార్టీ పీరాయించి టిడిపికి ఆకర్షితులై వచ్చిన శ్రేణులను గుండుమల పసుపు కండువా వేసి టీడీపీలోకి సాధారంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి , మైనారిటీ జిల్లా అధ్యక్షుడు భక్తర్, కన్వీనర్ లక్ష్మీనారాయణ, కురుబ సంగం అధ్యక్షుడుగోవిందప్ప, కౌన్సిలర్స్ ఉమా శంకరర్, కల్లుమర్రి సర్పంచ్ ,క్లస్టర్ ఇంచార్జీ నాగరాజు, మండల తెలుగు యువత అధ్యక్షుడు మారుతి రెడ్డి, యూనిట్ ఇంచార్జీతిమ్మరాజు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీధర్‌కు టికెట్ ఇస్తే మేము పనిచేయం ముఖ్యమంత్రికి చెప్పిన కొత్తకోట సోమశేఖర్ రెడ్డి



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** వచ్చే ఎన్నికలలో పుట్టపర్తి నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి తిరిగి టికెట్ కేటాయిస్తే తాము అభ్యర్థి విజయానికి పని చేయమని ఆ పార్టీ సీఈసీ సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంగళవారం ఉదయం శ్రీ సత్య సాయి విమానాశ్రయానికి విచ్చేయగా ఆయనను వైకాపా నాయకులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి తనయుడు చక్రధర్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి కొత్తకోట సోమశేఖర్ రెడ్డి మధ్య రెండు నిమిషాల పాటు సంభాషణ జరిగినట్టు తెలిసింది. వచ్చే ఎన్నికలలో పుట్టపర్తి నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి కొత్తకోట సోమశేఖర్ రెడ్డి కి సూచించగా, ప్రస్తుతం ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి టికెట్ ఇవ్వరాదని ఒకవేళ ఆయనకే టికెట్ ఇస్తే తాము ఎన్నికలకు దూరంగా ఉంటామని సోమశేఖర్ రెడ్డి పేర్కొన్నట్టు సమాచారం. ఈ సందర్భంగా కలుగజేసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో కలిసి తాడేపల్లి కి రావాలని సూచించగా, అభ్యర్థి ప్రకటన సమస్యను ముందు పరిష్కరించాలని ఆ తర్వాత తాడేపల్లి కి వస్తామని పేర్కొన్నట్టు తెలిసింది. తాడేపల్లి కి వస్తే అక్కడే మాట్లాడుకుందామని ముఖ్యమంత్రి చెప్పారని, ప్రస్తుత ఎమ్మెల్యేకి టికెట్ కాకుండా మరో ఎవరికైనా టికెట్ ఇస్తే తాడేపల్లి కి వస్తామని చెప్పినట్టు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.
రాబోయే ఎన్నికలలో నూతన వ్యక్తికి టికెట్ కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరామని, తమ విన్నపాన్ని ఆలకించకుండా పార్టీ అధిష్టానం అదే అభ్యర్థికి టికెట్ కేటాయిస్తే తమ దారి తాము చూసుకుంటామని కొత్తకోట సోమశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. తన కుమారుడు చక్రధర్ రెడ్డి తో పాటు పాముదుర్తి రవీంద్రారెడ్డి తనయుడు ఇంద్రజిత్ రెడ్డి తదితరులు ముఖ్యమంత్రికి ఈ విషయాన్ని చెప్పామని కొత్తకోట సోమశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

## నారా లోకేష్ వేసిన బాటలు పార్టీ భవిష్యత్‌కు పునాదులు

**- నియోజక వర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి**



**మడకశిర మేజర్ న్యూస్ :** యువగలం పేరిట టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వేసిన బాటలు పార్టీ పూర్వ వైభవం తీసుకురా వడంతో పాటు యువత భవిషత్ ప్రణాళికకు పునాదులు వేశారని నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి అభిప్రాయ పడ్డారు. పార్టీ అధినేత చంద్రబాబు తనయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని మంగళ వారం పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉంటున్న పార్టీ కార్యాలయంలో అశేష పార్టీ శ్రేణల నడుమ ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. తొలుత నారా లోకేష్ పేరిట రాయించిన కేక్ ను పార్టీ శ్రేణుల హర్షధ్వనుల గుండుమల తిప్పేస్వామి కట్ చేసి తెలుగు తమ్ముళ్ళకు తినిపించి సంబ్రమంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ ఉన్నాడన్న ధైర్యం కార్యకర్తలకు ఊపిరి పోస్తుందని పేర్కొన్నారు. అంతే కాక చినబాబు వున్నాడన్న నమ్మకం పార్టీ భవిష్యత్తుకు బాటలు వేస్తుందని పొగడ్తలతో ముంచేత్తారు. త్వరలో జరగబోవు శాసనసభ పోరులో రాజకీయ రథసారథివై మునుముందుకు సాగుతూ ప్రజాక్షేత్రంలో దళపతి పై విజయడంకా మోగించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి , గ్రామీణ కన్వీనర్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు రాజా, ఉమాశంకర్,డాక్టర్ సెల్ తాలూకా అధ్యక్షుడు డాక్టర్ ,లక్ష్మం పల్లి మల్లికార్జున,పుల్లయ్య చౌదరి,సన్నిరప్ప, క్లస్టర్ ఇంచార్జి కల్లుమరి నాగరాజు ,తదితర పార్టీ శ్రేణులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



## లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తాం పని చేస్తాం -అందరు ఐకమత్యంగా పని చేద్దాం

**రొళ్ల, మేజర్ న్యూస్ :** మడకశిర నియోజకవర్గం నుండి చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పం మండల కేంద్రం నందు నిర్వహించిన జయహో బిసి కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు వి య%శీ% పాండురంగప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు బీసీ లందరూ ఏకమై ప్రతి నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించుకునేందుకు లక్ష్య%శీ%తో ప్రతి ఒక్క బీసీ కార్యకర్తలు నాయకులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రతి బీసీ కులస్తుని కలిసి ఈ సైకో ముఖ్యమంత్రి బీసీలకు ఎలా అన్యాయం చేశాడో వాడవాడలా ప్రతి ఇంటి ఇంటికి తిరిగి బీసీని ఎలా అనగా దక్కాడు 74 మంది బీసీలను హత్య చేయించి 2650 మంది బీసీ నాయకుల పైన కార్యకర్తల పైన కేసులు పెట్టించి జైలుకు పంపించిన ఘనత ఈ సైకో ముఖ్యమంత్రి దేనిని మా బీసీలు నా ఎస్సీలు అంటూ అందరిని అనగదొక్కి కార్యక్రమం పెట్టుకున్నాడని స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆనాడు బీసీలను గురించి 24% రిజర్వేషన్ పెంచి బీసీలకు రాజ్యాధికారం కల్పించారు అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గారు 24 శాతం నుంచి 34% పెంచి బీసీలకు పెద్దపీట వేశారు అలాగే బీసీ కులస్తులందరికీ ఆదరణ కార్యక్రమం కింద పనిముట్లు సబ్సిడీతో యంత్రాలు అనేక రూపంలో బీసీలకు న్యాయం చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు కి తగ్గిందని అందువల్ల రాబోయే రోజులు బీసీ కులస్తులందరూ ఏకతాటిపై వచ్చి కుప్పం లక్ష్యం లక్ష మెజార్టీ ఓట్లతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## లోకేష్ జన్మదిన సందర్భంగా అన్నదానం



**సత్య సాయి జిల్లా పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్**

నారా లోకేష్ జన్మదిన సందర్భంగా పుట్టపర్తి తెలుగు యువత ,తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్ర మాన్ని మంగళవారంనిర్వహించారు. పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలో ప్రధాన రహదారిలో అభిమానులు, నాయకులు, కేకు కోసి పంచిపెట్టారు. అనంతరం ఆసుపత్రి సమీపంలోని ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదవాడి ఆకలి తీర్చడానికి ప్రతి మండలానికి ఒకటి అన్న క్యాంటీన్ ప్రారంభించి నిరుపేదల ఆకలి తీర్చ నున్నామని తెలిపారు. అనంతరం తెలుగు యువత నాయకులు వూరి వాకిలి సురేష్ , సామకోటి ఆదినారాయణ, జయప్రకాష్, తెలుగుదేశం పట్టణ మండల కన్వీనర్ రామాంజనేయులు, అంబులెన్స్ రమేష్, పైపల్లి బద్రి కోట్లో వెంకటేష్ , ఆవల సుబ్రహ్మణ్యం గుట్లపల్లి చిన్న గంగాద్రి వెంకట రాముడు ,ప్రభాకర్, మాల మనోహర్, రామప్ప వెంకట గారి పల్లి శంకరప్ప ,రాచువారి పల్లి కేశవ, చాకలి పోతున్న స్థానిక నాయకులు. పాల్గొన్నారు.

## ఈ నెల 28న చలో రాజమండ్రి



**కదిరి టౌన్ , మేజర్ న్యూస్ :** యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పాత పెన్షన్ సాధనకై ఈనెల 28న చలో రాజమండ్రి కార్యక్రమాన్ని దిగ్వి జయం చేయడానికి యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి చెన్నూర్ తాహెర్ వలి, వైవి సుబ్బారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున, సిపిఎస్ సబ్ కమిటీ కన్వీనర్ సునీల్ కుమార్ లు పిలుపు నిచ్చారు.వారి తో పాటు కదిరి ప్రాంత 10 మండలాల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు అయినటువంటి వి సంతోష్ కుమార్, ఖాజా మొహి ద్దిన్ , మనోహర్, మధు సూదన్, రమణ నాయ క్, ఖాదర్ బాషా, బాలాజీ నాయక్, రామసుబ్బయ్య, నాగరాజు నాయక్, నాగరాజు, హనీఫ్ రామ్మోహన, ఫయా జ్ ,ఇర్ఫాన్, బ్రహ్మ రమేష్ ,శివ నాయ కులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ముందుండి ఓపిఎస్ సాధనకై చలో రాజమండ్రి కార్యక్రమాన్ని దిగ్వి జయం చేయడానికి అందరు కృషి చేయా లన్నారు.

# శ్రీరామరెడ్డి తాగునీటి కార్మికుల సమ్మె విరమణ

- మాట నిలబెట్టుకున్న ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి





**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** శ్రీ నీలకంతాపురం శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకం రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాలలో పని చేస్తున్న కార్మికులు జనవరి ఒకటో తేదీ నుండి 21వ తేదీ వరకు జీతాల కోసం కార్మికులు సమ్మె చేయడం జరిగింది. ప్రస్తుతం ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మరియు కాంట్రాక్టర్ రాయదుర్గం కార్మికులకు రావలసినటువంటి ఐదు నెలల జీతాలకు గాను నాలుగు నెలల జీతాలు కార్మికుల ఖాతా నందు వేయడం జరిగింది. అలాగే గత ఒప్పందం నందు కాంట్రాక్ట్ ఇవ్వవలసిన రూ.3100లకు గాను కాంట్రాక్టర్ కార్మికులతో చర్చించి రూ.2500లకు గాను తీర్మానం చేసుకొని కార్మికుల ఖాతా నందు జనవరి 22వ తేదీన కార్మికుల ఖాతాలో జమ చేశారు. సంవత్సరాల తరబడి కాంట్రాక్టర్ కలం నాయుడు ఐదు నెలల పిఎఫ్, మరియు ప్రస్తుత కాంట్రాక్టర్ శివారెడ్డి పది నెలల పిఎఫ్ వేయాలని కార్మికులు పట్టుబట్టారు. దీంతో రాయదుర్గం నియోజకవర్గం వైయస్సార్సీపి సమన్వయకర్త కార్మికులను పిలిపించి తాగునీటి కార్మికులకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా కార్మికులకు కాంట్రాక్టర్ పిఎఫ్ వర్తించదని, టెండర్లు పిలిచినప్పుడు అగ్రిమెంట్ నందు పీఎఫ్ వేయాలని లేదని, తాగునీటి కార్మికులకు పిఎఫ్ వర్తించదని చెప్పారని, తెలియజేయడం జరిగింది అందుకు వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, పిఎఫ్ వర్తించేలాగా అధికారుల దృష్టికి నేను తీసుకువెళ్తానని, వారితో మాట్లాడుతానని తెలియజేశారు. ప్రస్తుతం గ్రామాలలో త్రాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని సమ్మె విరమింప చేసి ప్రజలకు తాగునీరు అందేలా చూడాలని, మీ సమస్యల కోసం నేను కూడా అన్ని ప్రయత్నాలు చేస్తానని, ప్రజలకు నీరు అందిస్తూ మీ సమస్యలన్నీ పరిష్కారం అయ్యేంతవరకు మీతో పాటు నేను ఉంటానని తెలియజేశారు. అందుకు కార్మికులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కార్మికులు పైపులు పగలగొట్టారని తమపై పెట్టినటువంటి అక్రమ కేసులను ఎత్తివేయాలని తెలిపారు. అందుకు ఉన్నతాధికారులతో మాట్లాడతానని తెలియజేశారు. కార్మికులు ఎపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి చెప్పిన మాటలను అంగీకరించి సమ్మె విరమింప చేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** శింగనమల నియోజకవర్గం లోని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ద్విసభ్యకమిటి సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి , జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు మాజీజడ్పీటీసీ కాటప్పగారి రామలింగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పెద్దఎత్తున టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలుఘనంగా నిర్వహించారు. బుక్కరాయసముద్రం మండల టీడీపీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ లక్ష్మినారాయణ,ఎస్.నారాయణ స్వామి, కేశన్న, మల్లేసు,మాజీఎంపీటీసీ నారాయణ స్వామి,బాబయ్య, చితంబరి తదితరపాల్గొన్నారు.బుక్కరాయసముద్రం టీడీపి మండల నాయకులు మరియు పెద్దఎత్తున టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.టీడీపీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

## గ్రామ దేవర కార్యక్రమంలో
# రాజకీయ నాయకులు

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :**మండలం పరిధిలోని కనంపల్లి గ్రామంలోని ఊరు దేవర కార్యక్రమంలో టీడీపీ నాయకులు నియోజకవర్గ తెలుగుయువత ప్రధానకార్యదర్శి హరిప్రసాద్ రెడ్డి ఇంటికీ విందు కార్యక్రమంకు హాజరుయిన అయినా శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి, జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు మాజీజడ్పీటీసీ కాటప్ప, రామలింగారెడ్డి, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు,గేట్ కృష్ణ రెడ్డి తదితర మండల టీడీపీ నాయకులు, పెద్దయేతున్న గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు
- పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్..



**రామగిరి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత యువతరం నాయకుడు నారా లోకేష్ జన్మదినం సందర్భంగా రామగిరి మండలంలోని వెంకటాపురంలో మాజీ మంత్రి పరిటాల సునీత కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. నారా లోకేష్ జన్మదినం సందర్భంగా కేకును కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య కుంటిమద్ది బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్ర వర్ధంతిని జయప్రదం చేయండి
- మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్



**రామగిరి మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ మంత్రి వర్యులు కీర్తిశేషులు పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి సందర్భంగా రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పిద్దాం. కావున తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పరిటాల అభిమానులు అందరూ తరలివచ్చి పరిటాల రవీంద్ర వర్ధంతిని జయప్రదం చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. ధర్మవరం రాప్తాడు నియోజకవర్గాల నుంచి ప్రజలు కార్యకర్తలు భారీగా తరలిరావాలని వారు తెలియజేశారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి జగన్

-అందరం సమిష్టిగా కృషి చేసి జగనన్నను ముఖ్యమంత్రి చేద్దాం
-కళ్యాణదుర్గంలో నన్ను ఆశీర్వదించి.. గెలిపించండి
-విలేకరుల సమావేశంలో ఎంపీ తలారి రంగయ్య పిలుపు




**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించి పలు రకాల సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రజా శ్రేయస్సు కోసం శ్రమిస్తున్న మన జగన్ ప్రభుత్వ నాయకత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త ఎంపీ తలారి రంగయ్య నియోజకవర్గ ప్రజలకు విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి ఉషశ్రీ చరణ, మాజీ మంత్రి శంకర్ నారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షులు పైల నరసింహయ్య, ఎంఆర్సిరెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజాభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజాభిమానాన్ని చూడగన్న మన ప్రియతమ ముఖ్యమంత్రిని మరోసారి గెలిపించి ముఖ్యమంత్రి చేద్దామని మరింత అభివృద్ధికి దోహదపడే విధంగా కృషి చేద్దామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి పలు ప్రజాసంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు. అదేవిధంగా జగనన్న నాయకత్వంలో తాము సమిష్టిగా సైనికుల పనిచేస్తామని అయితే పార్టీ అధిష్టానం మేరకు అభ్యర్థులు ప్రాంతాల మార్పులు జరిగాయని పార్టీ ఆదేశిస్తే మేమందరం మనమందరం పార్టీకి అనుగుణంగా పని చేయాల్సి ఉంటుందని అది చేద్దామని ఈ సందర్భంగా ఎంపీ రంగయ్య తెలియజేశారు. వైఎస్ఆర్ పార్టీలు తమ నాయకులు కానీ కార్యకర్తలు పట్ల గాని ఎలాంటి విభేదాలు లేవని అందరూ సమిష్టిగా కృషి చేద్దామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తలారి రంగయ్య, మంత్రి ఉషాశ్రీ చరణ్, మాజీ మంత్రి శంకర్ నారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షులు పైల నరసింహయ్య, ఎంఆర్సిరెడ్డి స్థానిక నాయకులు మున్సిపల్ చైర్ పర్సన్ రాజ్ కుమార్, వైస్ చైర్మన్ ఫణి కౌన్సిలర్లు పలు విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి స్పందన కరువు

**అగళి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చెపడుతున్న రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి స్పందన కరువైంది.మండలంలోని ఇరిగేపల్లి పంచాయితీలో మంగళవారం గ్రామసచివాలయం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం మూలంగా ప్రజలకు ఆరోగ్య సురక్ష పట్ల అవగాహన లేకపోవడం తో తక్కువ సంఖ్యలో ఆరోగ్య సురక్ష కు హాజరై వైద్యాపరీక్షలు చేయించుకొన్నారు. ఒక రకంగా కార్యక్రమం చేసాం ముగించాం అనే రీతిలో చేసి ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడచారనే విమర్శలు వ్యక్తం అవుతుంది. కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు ఎవరూ హాజరు లేకపోవడం గమనార్హం. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు అంతగానో దోహదపడుతాయన్నా ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టుతుంది కాని మండలం లో ప్రభుత్వ ఆశయాలకు అధికారులు విరుద్ధంగా వ్యవహారిస్తున్నారనే అభిప్రాయం ప్రజల నుండి వ్యక్తం అవుతుంది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు కేవలం 22 మంది రోగులు మాత్రమే వైద్య పరీక్షలు చేయించుకోగా అందులో 12 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈసందర్బంగా



వైద్యాధికారులు గాయత్రి శ్రీనివాసులు, బాల ప్రణీత్, మహబూబ్ ఛాంద్, వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాయత్రి హేమంతరాజు పంచాయతీ కార్యదర్శి రంగనాథ్, వైద్యసిబ్బంది సూపర్వైజర్ జయమ్మ, ఏఎన్ఎంలు గంగిరెడ్డి, ఎం ఎల్ హెచ్ పి లు,ఆశాకార్యకర్తలు మహాలక్ష్మి,లక్ష్మమ్మ,బాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్‌గా నలుగురికి పదోన్నతి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో హెడ్ నర్సులుగా విధులు నిర్వహిస్తున్న నలుగురికి గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ లుగా పదోన్నతులు పొందడం జరిగిందని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ మంజు తెలిపారు. రాయలసీమ రీజినల్ కడపలో మంగళవారం జరిగిన పదోన్నతుల కౌన్సిలింగ్లో వారికి పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు అందించారని ఆమె తెలియజేశారు. వారిలో ఏ పద్మావతి, బి పద్మావతి లను ఆదోని మెడికల్ కళాశాల గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ లుగా, ఎం భూదేవిని కడప సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి, జి పార్వతిని పులివెందల మెడికల్ కళాశాలకు గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ లుగా పదోన్నతులు పొందడం జరిగిందని ఆమె తెలిపారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తో కలిసి కౌన్సిలర్లు కేక్ కటింగ్ జరిపారు. నారా లోకేష్, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రానుంది అని జేసీ అస్మిత్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త, అభిమానులు సమిష్టిగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. వైసీపీ పట్ల ప్రజలు వెతుకు చెందారని మరో రెండు నెలలు ఆంధ్రాకి పట్టిన దరిద్రం వీడి మంచి రోజులు రానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రహీం కౌన్సిలర్లు విజయ్ కుమార్ ,మల్లికార్జున, షేక్షావలి ,తలారి అరుణ, జింక లక్ష్మీదేవి, రేష్మ పర్వీన్, జ్యోతి ,తెలుగుదేశం పార్టీ నాయకులు బబ్లు కంబగిరి రాముడు బూర్గుల రాముడు ఉస్మాన్ హాజీ పాల్గొన్నారు..

# భవిష్యత్ తరాలకు గొప్ప నాయకుడు నారా లోకేష్

**-మాజీ ఎమ్మెల్యే ఈరన్న**



**మడకశిర మేజర్ న్యూస్:** భావితరాలకు భవిష్యత్తును అందించే మహెూన్నత వ్యక్తి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అని మాజీ ఎమ్మెల్యే ఈరన్న అభివర్ణించారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తనయుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం ఈరన్న, ఆయన తనయుడు డాక్టర్ సునీల్ కుమార్ నేతృత్వంలో తెలుగు తమ్ముళ్ళు సంబరాలను తలపించేలా వేడుకలను అట్టహాసంగా జరుపుకున్నారు. తొలుత పట్టణంలోని పాత పోస్టాఫీసు వద్ద వుంటున్న పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి మార్గమధ్య ఎన్టీఆర్, అంబేద్కర్, వాల్మీకి, విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించి ర్యాలీ ముందుకు సాగిపోతూ పట్టణ పరిధిలోని తులసీదామా వృద్ధాశ్రమంకుచేరుకుంది. వృద్ధాశ్రమంలో కొలువుదీరిన దేవతా మృతులకు ప్రత్యేక పూజలు చేయించి చినబాబు నారా లోకేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలను పురస్క రించుకొని వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులతో పాటు పార్టీ కార్యకర్తల నడుమ కేక్ ను కట్ చేసి లోకేష్ కి పుట్టినరోజుశు భాకాంక్షలుతెలిపారు. అనంతరం వృద్ధాశ్రమంలో వుంటున్న వృద్ధులకు మాజీ శాసన సభ్యులు ఈరన్న , తనయుడు డా" సునీల్ కుమార్ స్వహస్తాలతో భోజనం వడ్డించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ గళం పాదయాత్ర ద్వారా నారాలోకేష్ రాష్ట్రంలో ఉన్న ప్రజా సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన కొచ్చారని, వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువగళం ద్వారా గుర్తించినటువంటి ప్రజాసమస్యలను తక్షణమే పరిష్కర చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీసీనియర్ నాయకులు, పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీ టీసీలు,తదితరులుపాల్గొన్నారు.

# కదిరిలో వైసీపీ మళ్లీ గెలవాలి

## డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఇంటికి వెళ్లిన మంత్రి పెద్దిరెడ్డి

**కదిరి, మేజర్‌న్యూస్ :**



కదిరి నియోజకవర్గం వైసీపీ కంచుకోట అని.. రానున్న ఎన్నికలలో మళ్లీ వైసీపీ గెలవాలని, అందుకోసం నాయకులంతా ఏకతాటిపై పనిచేసి గెలిపించాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్, సీనియర్ నాయకులు డాక్టర్ బత్తల వెంకటరమణలకు సూచించారు. మంగళవారం కదిరి పట్టణ సమీపంలోని కుమ్మర వాండ్ల పల్లిలోని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్, సీనియర్ నాయకులు డాక్టర్ బత్తల వెంకటమరణ ఇంటికి వెళ్లారు. మంత్రి రాక సందర్భంగా డాక్టర్ హరిప్రసాద్ పుష్పగుచ్చం అందజేసి, పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చి, మేళ తాళాలు వాయిస్తూ.. భారీగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పెద్దిరెడ్డి వారితో మాట్లాడుతూ ఎన్నికలలో వైసీపీ పార్టీ మళ్లీ కదిరిలో గెలవాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సామాజికవర్గ పరంగా ముస్లిం మైనార్టీ నేత బీఎస్ మక్బూల్ అహ్మద్‌కు టికెట్ కేటాయించారన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వస్తే పార్టీ గెలుపుకై కష్ట పడినవాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. మంత్రి పెద్దిరెడ్డి బత్తల హరిప్రసాద్ ఇంటికి రాక సందర్భంగా అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు చేరుకోవడంతో కోలాహలంగా మారింది. మంత్రి వెంట కదిరి సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్, సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి,నాయకులు వజ్ర భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు. మంత్రి రాక సందర్భంగా ఉదయం నుంచే డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఇంటికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు బారీగాచేరుకోగా.. వారికి భోజన వసతిని సైతం డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఏర్పాటు చేశారు.

# ఘనంగా టిడిపి యువ నేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**తనకల్లు,మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళ వారం బాణా సంచా పేలుస్తూ, కేరింతల మధ్య కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడు తూ యువతరానికి పునాదులు వేస్తూ ప్రజల అభ్యున్నతి ధ్యేయంగా భావితరాల భవిష్యత్తు బాసటలు వేస్తూ దిశగా ముందు కు సాగుతున్న నారా లోకేష కు భగవం తుడు ఆయురారోగ్యాలతో తుల తూగుతూ ఇలాంటి మరెన్నో జన్మదినం కార్యక్రమాలు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు తోట సరోజమ్మ, శోభారాణి, సోంపాలెం నాగభూ షణం,మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జిలు పిజి మల్లికార్జున, జరిపిటి రవి, శ్రీధర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వాల్మీకి అశోక్, ఎస్సీ సెల్ చిన్నప్ప, మైనార్టీ సెల్ దస్తగిరి, జియావుల్లా, వార్డు నెంబర్ దాము, ప్రసాద్, వి. రమణ , లాలూ సాబ్, ఫకీర్ సాబ్, రామచంద్ర, మస్తాన్, నారాయణ స్వామి, శంకర్ నాయుడు, శ్రీరాములు, లక్ష్మీనా రాయణ, చిన్న కుల్లాయప్ప, ఓబులేసు, చంద్రప్ప లక్ష్మన్న రమణ, శ్రీనివాసులు, శ్రీరా ములు, రామాంజులు, వెంకటరమణ, కిష్టప్ప, నరసింహులు, రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# తమకు మద్దతిచ్చిన వారందరికీ ధన్యవాదాలు..

**-అంగన్వాడి కార్యకర్తలు**



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** తమ డిమాండ్ల సాధన కోసం 42 రోజులపాటు సమ్మె చేపట్టామని, సమ్మెలో ఉన్నంత కాలం తమకు మద్దతుగా నిలిచిన పార్టీల నాయకులకు, పాత్రికేయులకు ధన్యవాదాలు తెలియ జేస్తునట్లు అంగన్వాడి కార్యకర్తలు పేర్కొ న్నారు. 42 రోజులపాటు వివిధ పద్ధతుల్లో విన్నుతో నిరసనలు తెలియజేశామని, తాము తెలియజేస్తున్న ఆందోళనలు పత్రికల ద్వారా ఇతర ప్రాంతా లకు చేరవేశా రని వారందరికీ విశాల పదంతో అభినంద నలు తెలియజే స్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ లీడర్ రంగమ్మ, సెక్టార్ లీడర్లు పద్మావతి, అరుణమ్మ,మేరీ, సుజాత లక్ష్మి దేవి, కమలమ్మ ,గంగా దేవి, కమలా బాయి, రమణమ్మ ,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయోత్సవ సభ నిర్వహించిన అంగన్వాడి, సిఐటియు నాయకులు

**కదిరి, మేజర్ న్యూస్:** 42 రోజుల అంగన్వా డీల సమ్మె విజయ వంతం కావడంతో మంగళవారం కదిరి ప్రాజెక్ట్ అంగన్వాడీలు, సిఐటియు నాయకులు పట్టణంలోని



ఎన్జీవో హెూంలో విజయోత్సవ సభ నిర్వహించి అనంతరం కేక్ కట్ ఆనందం వ్యక్తం చేశారు. ముందుగా అంగన్వాడి సమ్మెలో ప్రాణాలు కోల్పోయిన అంగన్వాడీ కార్యక ర్తలు, ఆయాలకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూ నియన్ నాయకులు మాబున్నీసా, లక్ష్మీదే వి, సుజాత,, సువర్ణ, చంద్రకళ, వకుల, హేమలత, భారతి, సీఐటీయూ నాయ కులు జి.ఎల్ నరసిం హులు, జగన్మోహన్, ముస్తాక్, రామ్మోహన్, ఫాజిల్, నారాయణ, ఎస్ఎఫ్ఐ నాయకులు బాబ్జాన్, తదితరులు పాల్గొన్నారు. నాయ కులు మాట్లా డుతూ 42 రోజులపాటు తమ న్యాయమైన సమస్య ల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వ నిర్బం ధాన్ని ఎదిరించి ప్రాణా లను పణంగా పెట్టి ముక్కోని దీక్షతో అలు పెరుగని పోరాటప టిమతో తమ డిమాం డ్ లు సాధించుకున్న ఈ సమ్మె చరిత్రలో నిలిచిపోతుందన్నారు. సమ్మె విరమణ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.

## ప్రజాసేవే పరమ వదిగా పనిచేస్తున్న బండి కిష్టప్ప

### మరోసారి మానవత్వం చాటుకున్న బండికిష్టప్ప

### ఆలయ నిర్మాణంకు విరాళం



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గ ప్రజలకు సేవలందించడంలో ప్రజాసేవే పరమవదిగా పనిచేస్తున్న వాల్మీకి అధ్యక్షులు బండి కిష్టప్ప మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. రాయదుర్గం రూరల్ పరిధిలోని ఆయత్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించే మారెమ్మ దేవాలయాలకు 5100 రూపాయలు వాల్మీకి అధ్యక్షుడు బండి కిష్టప్ప అయత్ పల్లి వాల్మీకి నాయకులకు మంగళవారం తన నివాసంలో విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వాల్మీకి అధ్యక్షులు బండి కిష్టప్ప ప్రసంగిస్తూ రాయదుర్గం నియోజకవర్గంలోని గత ఐదు సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం నాకు ఆనందాన్ని కలిగిస్తుందని ఆయన అన్నారు. పలు గ్రామాలలో నిర్మించే వాల్మీకి విగ్రహాలకు దేవాలయాలకు వాల్మీకి ప్రస్తుత కు అండగా నిలబడడం, పార్టీలకు అతీతంగా సామాజిక వర్గాలకు సహాయం అందించడం నా పూర్వజన్మ సుకృతం అని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు వాల్మీకి నాయకులకు పార్టీలకు అతీతంగా నేను ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తానని, రాబోయే రోజుల్లో వాల్మీకి కులానికి సర్వం ధారబోస్తానన్నారు. అనంతరం విరాళ మం అందుకున్న ఆయితపల్లి వాల్మీకి నాయకులు బండి కిష్టప్పను అభినందిస్తూ సన్మానించారు. ఈ విరాళ కార్యక్రమంలో వాల్మీకి సేవా సమితి కార్యదర్శి ఎన్ టి సిద్దప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, కోశాధికారి బండి చంద్రశేఖర్, ఉప కోశాధికారి పై తోట రఘు, వాల్మీకి నాయకులు, కుల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బండారు ఆధ్వర్యంలో లోకేశ్ జన్మదిన వేడుకలు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** నవ యువనాయకుడు కార్యకర్తల రక్షకుడు యువగల రథసారథి నారా లోకేశ్ జన్మదిన సందర్భంగా గుంతకల్లు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ రిటైర్డ్ ఆఫీసర్ కురుబ జగదీష్, సింగల్ విండో మాజి అధ్యక్షులు సంజీవరాయుడు, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బొజ్జ నాయక్, 33వ వార్డ్ ఇంచార్జ్ కెఎల్ శీన, అనంతపురం పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చంద్ బాషా, పత్రల రామాంజనేయులు, రామరాజు యాదవ్, బండారు నగేష్, తమ్మినేని రమేష్, బండారు శివ, హేమంత్ చౌదరి, కొట్టాల రాజేష్, సంజీవరాయుడు, రఘు, సుధాకర్, రాజేష్, బండారు పులి నాయుడు, కుల్లాయి, రంగ స్వామి, సుంకప్ప, దర్గా భాస్కర్, ఉడాదల ప్రసాద్ మిత్ర బృందం, బెస్త శ్రీరాములు, దుర్గ ప్రసాద్, సతీష్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## పోరాడి విజయం సాధించిన అంగన్వాడీలకు జేజేలు

**రాయదుర్గం టౌన్ న్యూస్ :**

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని 43 రోజులపాటు పోరాడి ప్రభుత్వ మెడలు వంచి విజయం సాధించిన అంగన్వాడీల కు సి ఐటియు జేజేలు తెలుపుతున్నదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వంతో పోరాడే విజయం సాధించిన సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా రాయదుర్గం మండలం అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. అంగన్వాడీలు ఏర్పాటు చేసిన కేకును సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున కట్ చేసి వర్కర్లకు అందించారు. ఇది సిఐటియు అండతో అంగన్వాడి వర్కర్లు రాజీలేని పోరాటం చేసి సాధించిన విజయమని, ఎంతటి మొండి ప్రభుత్వమైనా ముఖ్యమంత్రి అయిన మెడలో వంచి తమ హక్కులను సాధించుకుంటామని చాటి చెప్పిన ఈ పోరాటం చిరస్థాయిగా గుర్తుండిపోతుందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ అంగన్వాడీల చేస్తున్న సమ్మె పట్ల ఎంత నిరంకుశంగా వ్యవహరించినప్పటికీ అంగన్వాడీలు మాత్రం వెనకడుగు వేయకుండా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేసిన పోరాటంలో ఎట్టకేలకు అంగన్వాడీలు విజయం సాధించారని తెలిపారు. ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేసిన



ఎక్కడ కూడా తగ్గకుండా, బెదరకుండా రాష్ట్ర ప్రభుత్వానికీ ఎదురెళ్లి పోరాడి విజయం సాధించారని తెలిపారు. అనేక రూపాలలో అంగన్వాడీలను ఇబ్బందులు గురిచేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేసింది, విధులకు హాజరు కాకపోతే ఉద్యోగాల నుండి తొలగిస్తా మని బెదిరింపులకు పాల్పడింది, ఎస్మా చట్టాన్ని ప్రయోగించింది, చివరికి జిల్లా కలెక్టర్లు అధికారులతో బెదిరింపులకు పాల్పడింది పోలీసులతో అక్రమ అరెస్టులను చేయించింది అయినప్పటికీ అంగన్వాడీలు మాత్రం బెదరకుండా పోరాటం జరిగిందని ఈ పోరా టంతో దిగొచ్చిన ప్రభుత్వం యూనియన్ నాయకులతో ఏడవసారి చర్చలు జరిపి అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరి స్తామని సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడంతో సమ్మెను విరమించారని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా కార్మిక వర్గం హక్కుల కోసం వారి సంక్షేమం కోసం సిఐటి చేసే పోరాటంలో కార్మికులందరూ ఇదే చైతన్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు.

## దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**శింగనమల మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి యువగళం పాదయాత్ర రథసారథి నారా లోకేష్ జన్మదిన వేడుకలు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. దండు శ్రీనివాసులు మాట్లాడు తూ నారా లోకేశ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిజ్ఞాన, పంచయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖను నిర్వహించిన మాజీ మంత్రి ఆయన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు కుమారుడు అన్నారు. ఆయన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడును మాజీ ముఖ్యమంత్రియు తెలుగు చలనచిత్ర నటుడును నైన నందమూరి తారక రామారావు మనుమడు. తెలుగుదేశం పార్టీ 2009 ఎన్నికల ప్రణాళికలో తెలియజేసిన నగదు బదిలీ పథకమును ఆయన అభివృద్ధి చేశారు.అతడు తెలుగుదేశం పార్టీ యువజన విభాగానికి నాయకత్వం వహించాడు.యువగళం: పార్టీ . కార్యక్రమం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆంధ్రప్రదేశ్ యువతను భాగస్వామ్యం చేసేందుకు, రాష్ట్ర రాజకీయ



ప్రక్రియలో చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు, నిర్భయంగా తమ గళాన్ని వినిపించేందుకు యువగళం పాదయాత్రను చేపట్టారు. ఈకార్యక్రమంలో దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, టియన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వహకార్యదర్శి బండి పరుశురాం, బిసి సెల్ పార్లమెంటు అధికార ప్రతినిధి బండి పరుశురాం, శింగనమలనియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, శింగనమల మండలం తెలుగు యువత అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్, సతీష్ రాయల్, ప్రసాద్ నాయక్, దండు ప్రకాష్,వడ్డే పవన్, శీనినాయక్, నరసింహ నాయక్, కాయల శివశంకర్, రమేష్ నాయక్, కుళ్ళాయప్ప నాయక్, సోము తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్న వినాయక సమితి సభ్యులు

### శ్రీరామ హిందూ ర్యాలీని విజయం చేసిన

## దుర్గం ప్రజలకు, హిందువులకు కృతజ్ఞతలు

### - గౌనీ ప్రతాప్ రెడ్డి

### వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీరామ్ హిందూ ర్యాలీకు భారీగా తరలివచ్చిన దుర్గం ప్రజలు

### జైశ్రీరామ్ అంటూ భక్తితో మార్మోగిన రాయదుర్గం పూరవీధులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అయోధ్య రాముని విగ్రహ ప్రతిష్టను నిర్వహిస్తున్న సందర్భంగా రాయదుర్గం పట్టణంలోని వినాయక ఉత్సవ సమితి అధ్యక్షులు గౌనీ ప్రతాపరెడ్డి, వినాయక సభ్యులు పిలుపు మేరకు రాయదుర్గం ప్రజలు స్వచ్ఛందంగా హిందూ విజయోత్సవ ర్యాలీలో పాల్గొనడం విశేషం. ఈ ర్యాలీలో పాల్గొన్న దుర్గం ప్రజలకు వినాయక ఉత్సవ సమితి సభ్యులు ర్యాలీలో పాల్గొన్న దుర్గం ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గౌనీ ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి దేవరెడ్డిపల్లి రాజేష్ మాట్లాడుతూ రాయదుర్గం ప్రజలు, అన్ని పార్టీలకు కులాలకు అతీతంగా మా పిలుపుకు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రాయదుర్గం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయ వద్దనుండి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి ర్యాలీలో పాల్గొని జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ భక్తిశ్రద్ధలతో రాయదుర్గం వినాయక సర్కిల్ నుండి కాలేజ్ గ్రౌండ్ వద్దకు శ్రీ బాల రాముని ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించడం కొరకు ర్యాలీగా కాలేజ్ గ్రౌండ్లో పాల్గొనడం జరిగిందన్నారు. అనంతరం ప్రజలకు పెద్ద సైజు ఎల్ఈడి ద్వారా లైవ్ ప్రోగ్రాం వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు ప్రజలు పార్టీలకు అతీతంగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి వారిపై ఆ రాముని ఆశీస్సులు ఉండాలన్నారు. అనంతరం దాదాపుగా 3000 మంది పైచిలుకు స్వామి గారి కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి సహకరించిన కాలేజ్ యాజమాన్యానికి, విద్యుత్ అధికారులకు, మున్సిపల్ అధికారులకు పోలీసులకు తదితరుల అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దేవ రెడ్డిపల్లి రాజేష్, మద్దిలేటి ప్రభాకర్, మద్దిలేటి సత్యనారాయణ, వినాయక ఉత్సవ సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



సీఎంని అడ్డుకుంటారని ఎమ్మార్పీఎస్ నాయకుల

## ముందస్తు అరెస్ట్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం ఉరవకొండ పర్యటన సందర్భంగా ఎక్కడ అడ్డుకుంటారేమోనని ఎమ్మార్పీఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బీసీఆర్ దాస్, ఇతర నాయకులను అనంతపురం రూరల్ సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేసి అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బీసీఆర్ దాస్ మాట్లాడుతూ అనంతపురం రూరల్ మండలం కురుగుంట లోని సర్వే నెంబర్ 41-141-3 41-3బి లో దళితుల ఇళ్ళ స్థలాలను రికార్ధుల ప్రకారం సర్వే చేసి ఎవరి స్థలం వారికి అప్పగిస్తామని చెప్పి అనంతపురం ఆర్ డి ఓ, తాసిల్దార్ కాలయాపన చేస్తున్నారని, గత 39 రోజులుగా దీక్షలు చేస్తున్న అధికారులకు సమస్యను వెంటనే పరిష్కరించాలని చలనం కూడా లేదని విమర్శించారు. దళితుల ఇళ్లస్థలాల పైన అధికారులు ఇంత నిర్లక్ష్యం పనికిరాదన్నారు. న్యాయ పోరాటం చేస్తున్న తమపై సీఎం పర్యటన సందర్భంగా ప్రజాస్వామ్యంగా అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించకపోతే త్వరలోనే అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి నగర బందుకు పిలుపునిస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో శివయ్య, చిలవారిపల్లి గుడిసి రామాంజి, కదిరిప్ప, రామాంజినేయులు బండారు, రెడ్డప్ప, నాగభూషణ, పెద్దలయ్య మద్దిలేటి రాజు, రాము, చైతన్య తదితరులు ఉన్నారు.

## పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి హాజరైన డేగల కృష్ణమూర్తి

**శింగనమల మేజర్ న్యూస్ :** రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యవర్గ సమావేశం రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి ,రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు అధ్యక్షతన విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో మంగళవారం జరగనున్న కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి హాజరయ్యారు ఈ సందర్భంగా డేగల కృష్ణమూర్తి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పంచాయతీ రాజ్ వ్యవస్థలు చిన్నాభిన్నం చేశాడని పంచాయితీలను సర్వనాశనం చేశాడని ఆయన తెలియజేశాడు ఈ కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించడం అయినది ఈనెల 30న గాంధీ వర్ధంతి సందర్భంగా తాడోపేడో తేల్చుకుందాం అనే కార్యక్రమం రాష్ట్రంలో 12918 గ్రామాలలో నివసిస్తున్న మూడు కోట్ల 50 లక్షల మంది ప్రజల న్యాయబద్ధమైన కోరికలు ఈరోజు నుంచి జరిగే మండల పరిషత్ సమావేశాలను సర్పంచులు ఎంపీటీసీలు బహిష్కరించాలని ప్రతి గ్రామంలో గ్రామ సమావేశాలు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించాలని రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరిగే సమయంలో సర్పంచులు ఎంపీటీసీలు మొదలగు వారు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని సర్పంచులు ఎంపీటీసీలు చలో కలెక్టరేట్ ముందర ధర్నాలు నిర్వహించాలని న్యాయబద్ధమైన కోరికలు తీర్చకపోతే సర్పంచులు ఎంపీ టీసీలు జడ్పిటిసి లు కౌన్సిలర్లు మనకు ఓటు వేసిన గెలిపించిన ప్రజల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అధికార పార్టీకి మన తడాఖా చూపించాలని తీర్మానాలు చేశారు.

## వృద్ధాశ్రమానికి నిత్యవసర సరుకులు అందజేత

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని గాజుల పల్లి గ్రామ కూడలి వద్ద ఉన్నటువంటి శ్రీ మాతృ శ్రీ వృద్ధా శ్రమానికి జే.కే.పల్లి వాసి సి. ధనుంజయ్ సి. కవిత దంపతుల (కుమారుడు సి. విష్ణు, కుమార్తె సి .మౌనిక) జన్మదిన సందర్భంగా నిత్యావసర సరుకులు, పాలు, బ్రెడ్డు, బిస్కెట్స్, అందించారు. ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి మాట్లా డుతూ మా ఆశ్రమం తరపున, వృద్ధుల తరపున మౌనిక ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకో వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. వారికి వారి కుటుంబ సభ్యు లకు ఆ దేవుడు ఆశీ స్సులు ఎల్లప్పుడూ ఉండాలని మన స్ఫూర్తిగా కోరుకుంటు న్నట్లు తెలిపారు.







రాబోయే ఎన్నికల్లో బీసీలే జగన్‌ను

# ఇంటికి పంపడం ఖాయం

- ఎమ్మెల్యేను సొంత వైసీపీ కార్య కర్తలే నమ్మరు...ఇక జనం ఏమి నమ్ముతారా?
- చెరువులను నింపే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది.
- జయహో బిసి కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**నల్లమాడ, మేజర్ న్యూస్ :**

రాబోయే ఎన్నికల్లో బీసీ వర్గాలే జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడం ఖాయ మని పుట్టపర్తి నియోజకవర్గ ,టిడిపి ఇన్చార్జ్ మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నల్ల మాడ టీడీపీ ఆఫీస్ అవరణంలో ఏర్పాటు చేసిన జయహో బిసి సభలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. మొదటగా మండలం లోని యర్రవంకపల్లి, రెడ్డిపల్లి, కమ్మవా రిపల్లి, పాత బత్తుల పల్లి, ఇనుముల వారిపల్లి, పులగం పల్లి, దోన్నికోట, మూలప్పగారిపల్లి, ఎద్దుల వాండ్లపల్లి, నల్లమాడ, బాసంవారి పల్లి,అరవవాండ్లపల్లి తండా తదితర గ్రామా లలో బైక్ ర్యాలీ నిర్వ హించారు. అనంతరం మాజీ మంత్రి పల్లె సమావేశంలో మాట్లా డుతూ వైసిపి పాల నలో అనేకమంది బీసీ లపై అనేక అక్రమ కేసు లు బనాయించి రకా లుగా వేధించిన వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపేందుకు సిద్ధం అయ్యారని అన్నారు. టీడీపీ హయాంలో బీసీ లకు రాజ్యాంగ పదవు లు దక్కితే,ఈ వైసీపీ పాలనలో అక్రమ కేసులు దక్కాయన్నా రు. ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న బీసీ నేతలపై అనేక అక్రమ కేసులు బనా యించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఎన్టీఆర్ ,చంద్రబాబు కృషితో బీసీలకు తీసు కొచ్చిన అనేక చట్టాల ను, రిజర్వేషన్లను తగ్గించి బీసీలకు ద్రోహం చేసిన ఏకైక వ్యక్తి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు . టీడీపీ వ్యవస్థాపకు లు స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబు కృషితో ఈరోజు అనేక మంది బీసీలు వివిధ రంగాల్లో ఉన్నత పదవులు అనుభవిస్తున్నారని కొనియాడారు. ఎన్ని జన్మలెత్తినా ఎన్టీఆర్ చంద్రబాబు రుణం తీర్చుకోలేనిదన్నారు.2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు .వచ్చిన వెంటనే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు.

### ఎన్నికల కోసమే వైసీపీ ఎమ్మెల్యే బూటకపు పాద యాత్ర

ఐదేళ్లు అధికారంలో ఉండి నియోజక వర్గం లోని చెరువులకు నీళ్లు ఇస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఇచ్చిన హామీని తుంగ లోకి తొక్కి త్వరలో ఎన్నికలు వస్తున్నా యనే కారణంతో మళ్లీ ప్రజలను మభ్య పెట్టేందుకు భూటకపు పాదయాత్ర చేస్తున్నా డని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ధ్వజ మెత్తారు. 2019 ఎన్నికల్లో నియోజక వర్గంలోని 193 చెరు వులకు గెలిచిన ఏడాది లోపే నీళ్లు ఇస్తామని ప్రజలకు ఇచ్చిన హామీ ఏమైందని ఎమ్మెల్యేని ప్రశ్నించారు .కనీసం ఏ ఒక్క చెరువుకైన నీళ్లు ఇచ్చావా అని నిలదీ శారు. ఈ దరిద్రపు పాలనలో కనీసం కాలు వల్లో నీరు కూడా పారించలేని దద్దమ్మ ఎమ్మెల్యే ఉండడం అవసరమా అని ప్రజ లను అడిగారు. 2018 లోనే టిడిపి అధికారంలో ఉన్నప్పు డు చెరువులకు నీళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనసాగించాడని గుర్తు చేశారు. 193 చెరువులకు నీళ్లు ఇచ్చేందుకు అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ 3కోట్ల 65 లక్షలు చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే డి పి ఆర్ సర్వే కోసం నిధులు విడుదల చేసిన సంగ తిని గుర్తు చేశారు . ఈ దుర్మార్గపు వైసిపి అధికారంలోకి వచ్చాక దాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు .మళ్ళీ కొత్తగా టెండర్ల పేరుతో ఎట్టిపోయిన తమ బినామీ కంపెనీ లకు ఈ ప్రాజెక్టు కేటా యించి పనులు చేప డుతున్నామని ప్రజల కు హామీ ఇస్తూ ఈ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ప్రజల చెవుల్లో మళ్ళీ పూలు పెట్టేందుకు పాదయాత్ర పేరుతో ఓ కొత్త నాటకం ఆడు తున్నారని తెలిపారు.

వైసీపీ పాలనలో 193 చెరువులు నింపడం ఎన్నటికీ సాధ్యం కాదన్నారు. ఎమ్మెల్యే మాటలకారి తప్పితే చేతల్లో చేయలేడని విమర్శలు గుప్పిం చారు. ఎమ్మెల్యే చేసిన అవినీతిపై తీవ్ర స్థాయిలో ధ్వజమె త్తారు. సొంత వైసీపీ నాయకులతోనే భూ కమిషన్లు తీసుకున్నా రని తాను అలా చేయా ల్సిన అవసరం లేద న్నారు. తాము అధి కారంలోకి రాగానే నియోజకవర్గం లోని అన్ని చెరువులకు నీరు ఇచ్చే బాధ్యత టిడిపి తీసుకుంటుం దని మాజీ మంత్రి పల్లె పేర్కొన్నారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బీసీ నేత అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సీఎంజగన్మో హన్ రెడ్డి బీసీలకు తీరని అన్యా యం చేశాడని, రాష్ట్ర అభివృద్ధి కూడా కుంటిపడిందని, రాష్ట్ర భవిష్యత్ దృష్ట్యా బీసీలు అందరు ఏకతా టిపైకి వచ్చి తెలుగు దేశం పార్టీ కి మద్దతు గా నిలవాలని, 2024 లో తెలుగుదేశం గెలుపు కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

టీడీపీ జిల్లా బీసీ నేత లు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగ పదవులు దక్కింది టీడీపీతో నే సాధ్యం అన్నారు. జగన్ పాల నలో బీసీల అణిచి వేత జరిగింది కానీ వారికి ఏ మాత్రం అభివృద్ధి జరగలేద న్నారు. జనసేన నాయ కులు పత్తి చంద్రశేఖ ర్ ,అబ్దుల్లా మాట్లా డుతూ తెలుగు దేశం పార్టీ జనసేన కలయిక చాలా పవిత్రమైనదని, బీసీలకు ఎన్టీఆర్ చంద్ర బాబు చేసిన సేవలు మరువలేనివన్నారు. టీడీపీ, జనసేన నాయ కత్వాన్ని ప్రజలు కోరు కుంటున్నారని అన్నా రు. పవన్ కళ్యాణ్ కి బీసీ పట్ల ప్రత్యేక మైన అభిమానం ఉందని బీసీలంతా గెలుపుకు సమిష్టి కృషి చేయా లని పిలుపునిచ్చారు.

మాజీ మంత్రి తో పాటు టీడీపీ బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనా రాయణ , టీడీపీ మండల కన్వీనర్ మైలే శివశంకర్, టీడీపీ బీసీ నాయకులు బోయ రామాంజనేయులు, సామకోటి ఆది నారాయణ, పల్లపు రవీంద్ర, పులివెందుల మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులు పార్థసారథి రెడ్డి , అరుణ కుమార్ , అంజినప్ప , మహిళ నాయకురాలు మణికు మారి, వలిపి సోమశేఖర్, రైతు సం ఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి , టీడీపీ యువ నాయకుడు శ్యామ్ బాబు, తెలుగు యువత అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, కృష్ణారెడ్డి, కొత్తచేరువు మండల కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, ఒడిసి మండల కన్వీ నర్ జయచంద్ర ,పీట్ల సుధాకర్, జాకీర్, మండల మాజీ ఎంపిపి బ్రహ్మానంద రెడ్డి ,సలాం ఖాన్ ,మంజునాథ రెడ్డి , అబ్బాస్ ఖాన్, బాబావలి ,దొన్నికోట రమణ, డాక్టర్ నాగ భూషణ్ ,బొమ్మయ్యా ,శ్రీరామ్ రెడ్డి, పుల్లప్ప, టిడిపి మహిళా నాయ కురాల్లు పరిమళ, వెంకట లక్ష్మీ, నళిని, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ నాయకుల అరెస్టు అన్యాయం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉరవకొండ పర్యటన సందర్భంగా ఆ ప్రాంతంలోని యుటిఎఫ్ నాయకులను మంగళవారం తెల్లవారుజామున వారి నివాసాల వద్దకు వెళ్లి అరెస్టులు చేయడం అత్యంత హేయమైన చర్యగా భావిస్తున్నామని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి ఏ ప్రాంతానికి వెళితే ఆ ప్రాంత యుటిఎఫ్ నాయకులను అరెస్టులు చేయడం పరిపాటిగా మారిందని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దానిలో భాగంగానే మంగళవారం తెల్లవారుజామున ఉరవకొండ ప్రాంతంలో ఉన్నటువంటి యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు రామప్ప జిల్లా కార్యదర్శి సంజీవ్ కుమార్ జిల్లా కౌన్సిలర్ నాగరాజులను అరెస్టు చేయడం నిర్బంధించడం వారిపట్ల అప్రజా స్వామీకంగా వ్యవహరించడం ప్రభుత్వానికి తగదని తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ తెల్లవారుజాము వారి నివాసాల వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి తీవ్ర మనోవేదనకు గురి చేయడం మంచి పద్ధతి కాదని. ఉదయం లేవగానే ఉద్యోగ ఉపాధ్యాయులు వారి విధులకు హాజరు కావడానికి రెడీ అవుతున్న సమయంలో వారి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించి అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం బాధాకరమని తెలిపారు.

# ఉరవకొండలో ఉరకలెత్తిన ఉత్సాహం



# ముఖ్యమంత్రి పర్యటన దృశ్యమాలిక

























## పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన టిడిపి నాయకుడు

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చీకటిమానిపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు బడా కోటిరెడ్డి కూతురు ధరణి రెండో వర్ధంతి సందర్భంగా పేద మహిళలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో బడా కోటి రెడ్డి, మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, సోంపాలెం నాగభూ షణం, క్లస్టర్ ఇంచార్జ్ మల్లికార్జున, వాల్మీకి మండల అధ్యక్షుడు అశోక్, అమర్నాథ్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, కురవ సంఘం నాయ కులు పూజారి కిష్టన్న, బూత్ కన్వీనర్లు వెంకటరమణ, మైనార్టీ నాయకుడు జియా వుల్లా, ఓబులేసు కుల్లయప్ప, రమణ, వెంకటేష్, గంగులప్ప , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జన్మదిన వేడుకలు



**ముదిగుబ్బ,మేజర్ న్యూస్ :** ఆర్థిక, సైనిక బలంతో రవి అస్తమించని సామ్రాజ్యంగా గుర్తింపు పొంది, బ్రిటిష్ పాలకుల ను దేశము నుండి తరిమివేయా లన్నా వజ్రాన్ని వజ్రం తోనే కోయాలన్న విధానమొకటే శరణ్య మని నమ్మిన వీర సైనికుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ అని మంగళవారం స్థానిక బస్సు షెల్టర్ వద్ద నిర్వహించిన నేతాజీ జన్మదిన వేడుకలలో పలువురు పేర్కొన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని పారద్రో లి దేశ ప్రజలు ఎదుర్కొంటున్న బానిసత్వాన్ని తొల గించి, దేశానికి స్వతంత్రం అందించ డానికి దేశవ్యాప్తంగా మితవాదులు అహింస మార్గంలో ఆందోళనలు చేస్తున్న సమయంలో అత్యంత సైనిక శక్తి కలిగిన బ్రిటిష్ సామ్రా జ్యాన్ని ఆయుధము, సైనిక బలంతోనే ఎదుర్కొనాలని ఆలోచనతో ప్రపంచ నాయకుల అండదం డలతో, దేశంలోని యువతి యువకుల సౌజన్యంతో ఆజాద్ హింద్ ఏర్పాటుచేసి ఆందోళనలను ఆయన చేపట్టారన్నారు. ఎందరో స్వతంత్ర పోరాట యోధులకు స్ఫూర్తిగా నిలిచార న్నారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ రమణప్ప, భాస్కర్, రంగనాయ కులు, టిడిపి నాయకు లు రమేష్ బాబు, టిడిపి పట్టణ అధ్య క్షులు మనోవార్, హరి, అమర్నాథ్ రెడ్డి, నారా యణస్వామి, నందు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడిల అలుపెరుగని పోరాటాల వలనే డిమాండ్ల సాధన.

**సత్య సాయి జిల్లా పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్**



అంగన్వాడీల 42 రోజుల అలుపెరిగిన పోరాటం వలన డిమాండ్ల సాధన సాధ్యమైందని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద పుట్టపర్తి ప్రాజెక్టు సంబంధించి విజయోత్సవ సభ నిర్వహించా రు. కేక్ కోసి సంబరాలు జరుపుకొన్నరు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు హాజరై మాట్లాడుతూ 42 రోజులు పాటు విరోచిత పోరాటాలు ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడి సమస్యలను సానుకూ లంగా స్పందించినందుకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అంగన్వాడీలతో ప్రభుత్వం చర్చలు సఫలం అయ్యాయి.

రాత్రి 10 గంటల నుండి 12 గంటల వరకు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారెడ్డి ,ప్రిన్సిపల్ సెక్రెటరీ జయలక్ష్మి కమిషనర్ జానకి ఫైనాన్స్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రావత్ తో మూడు యూనియన్ల ప్రతినిధులతో చర్చలు జరిపాయి. చర్చలు సానుకూలంగా జరగడంతో సమ్మెను విరమించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. సమ్మెలో పాల్గొని మద్దతు తెలియజేసిన లబ్ధిదారులకు,, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు ,మహిళా సంఘాలు, సామాజిక సంఘాలు వివిధ రాజకీయ పార్టీలు ప్రింట్ ,సోషల్ మీడియా పోలీస్ అధికారులకు అందరికీ ప్రత్యేకఅభినలు తెలిపారు. చర్చలలోఅంగీకరించిన10 అంశాలను

జూలై లో జీతాలు పెంచుతామని యూనియన్లకు ప్రభుత్వానికి ఇద్దరికీ ఆమోదయోగ్యమైన అమౌంటు ని పెంచుతామని రాతపూర్వకంగా మినిట్స్ కాపీ ఇస్తామని అంగీకరించారని ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బ్యాల్లఅంజి అంగన్వాడి పుట్టపర్తి ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు సుజాత నాగమణి కోశాధికారి మంజుల ప్రాజెక్ట్ లీడర్లు శ్రావణి శ్రీదేవి ఉష షర్మిల తదితరులు పాల్గొన్నారు.

## కదిరిలో నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి

**మంత్రికి ఘన స్వాగతం పలికిన వజ్ర భాస్కర్‌రెడ్డి**



**కదిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళవారం కదిరి పట్టణంలో వైసీపీ నాయకులు వజ్ర భాస్కర్‌రెడ్డి ఏర్పాటు చేసిన నూతన పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మంత్రి రాక సందర్భంగా వజ్ర భాస్కర్‌రెడ్డి, నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. రానున్న ఎన్నికల సందర్భంగా నూతనంగా కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని, కార్యకర్తలు, నాయకలకు అందుబాటులో కార్యాలయం ఉంటే పార్టీ బలోపేతంపై విస్తృతంగా చర్చించుకోవ డానికి ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగానే మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో పలువురు నాయకులు, వజ్ర అనుచరులు పార్టీలోకి చేరగా.. వారందరికీ కండువాలు వేసి ఆహ్వానించారు. నూతన కార్యాలయంను మంత్రి పెద్దిరెడ్డి ప్రారంభిచడం తమకెంతో సంతోషంగా ఉందని వజ్ర భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వజ్ర పూల మాలలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. మంత్రి వెంట నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్, సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, ఇతర వైపీపీ నాయకులు పాల్గొన్నారు.





## ఉత్సాహంగా కొనసాగిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పాదయాత్ర

**- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఘన స్వాగతం పలికిన నాయకులు, మహిళలు**

**ఓబుళదేవరచెరువు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అల్లాపల్లి పంచాయతీ చల్లావారిపల్లి, కాటంరెడ్డిపల్లి మీదుగా కొండకమర్ల, నవాబుకోట వరకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వైఎస్‌ఆర్ సంకల్ప పాదయాత్ర కొనసాగగా.. మంగళవారంతో 5వ రోజుకు పాదయాత్ర పూర్తి అయింది. ఆయా గ్రామాల మీదుగా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పాదయాత్ర చేస్తుండగా, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకొని ఎమ్మెల్యేకు ఘన స్వాగత పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని రైతులకు క్రిష్ణా జలాల ద్వారా నీటిని తెచ్చి చెరువులకు నింపడంతో రైతులు సస్యశ్యామలంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృతనిశ్చయంగా ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అనడానికి వైఎస్‌ఆర్ రైతు భరోసా, యంత్రసేవ తదితర వాటితో లబ్ది చేకూర్చుతున్నారని పేర్కొన్నారు. పాదయాత్రలో ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు 193 చెరువులకు నీరు నింపి రైతు రుణం తీర్చుకొంటామని ఎమ్మెల్యే తెలిపారు. 2024లో మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రైతులకు,మహిళలకు, విద్యార్థులకు ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదే అని, వచ్చే ఎన్నికలలోముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గెలిచి మరోమారు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, కన్వీనర్ రాజు నాయుడు, జడ్పీటీసీ దామోదర్‌రెడ్డి, సర్పంచ్ వెంకటరమణ, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, అగ్రిబోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, ఆనంద్‌రెడ్డి, చంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రంగారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాసులు, మధు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.